అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును. సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955

సంపుటి : 17 సంచిక : 251 | 23-10-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## రెండేళ్లలో ఉస్మానియా
# ఆస్పత్రి పూర్తి



- ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు
- ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు సిద్ధం చేయాలి
- ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

2 లో..

గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

2 లో..



## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఇసి

## తెలంగాణ రవాణా చెక్
# పోస్టుల ఎత్తివేత

- సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాల మీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

వార్త 2లో



## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

బిసి రిజర్వేషన్లు..
స్థానిక ఎన్నికలపై చర్చ
కీలక నిర్ణయాలు
తీసుకునే అవకాశం

వార్త 2లో

## గోండు బెబ్బులి కుమ్రం : కేటీఆర్




హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ఆదివాసీ యోధుడు.. తిరుగుబాటు వీరుడు.. గోండు బెబ్బులి కుమ్రం (కొమురం) భీమ్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ హయాంలో, కేసీఆర్ నేతృత్వంలో కుమ్రం భీమ్ ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే స్ఫూర్తిగా పాలన అందించామని గుర్తుచేశారు. వారి ఆశయాల సాధన దిశగా పయనించామని తెలిపారు. ఎస్టీ గురుకులాలు, కాలేజీల సంఖ్య పెంచడం, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ అందించడం, సీఎంఎస్టీఈఐ స్కీం ద్వారా గిరిజన బిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం.. కుమ్రం భీమ్ స్ఫూర్తిగా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ హయాంలో ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీమ్ పేరు పెట్టుకున్నందుకు, జోడేఘాట్‌లో సుందరమైన స్మృతి వనాన్ని ఏర్పాటు చేసినందుకు, హైదరాబాద్ మహానగరంలో కుమ్రం భీమ్ పేరిట ఆదివాసీ భవనాన్ని నిర్మించినందుకు గర్విస్తున్నామన్నారు. అస్తిత్వ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన కుమ్రం భీమ్‌కు జోహార్లు తెలిపారు.

## రవాణా శాఖలో ఎఐ
# సాంకేతికత అమలు

షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2 లో..

దిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం.

2 లో..




## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

దౌర్భగ్యస్థితి
కాంగ్రెస్ సర్కారు
బండిసంజయ్ ఫైర్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక
# ..కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గురుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై



## దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

2 లో..

మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు



## చర్లపల్లి-దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు


హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పండగల సందర్భంలో చర్లపల్లి–దనపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేసినట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 23, 28తేదీల్లో చర్లపల్లి– దనపూర్(07049)రైళ్లు, 24,29 తేదీల్లో దనపూర్–చర్లపల్లి (07092) రైళ్లు, 26న చర్లపల్లి– దనపూర్ (07049), 27న దనపూర్–చర్లపల్లి (07050)ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్టు అధికారులు వివరించారు. ఈ ప్రత్యేక రైళ్లు వచ్చి వెళ్లేప్పుడు కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్లార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, జబల్‌పూర్, కట్నీ, మైహర్, సత్నా, ప్రయాగ్‌రాజ్ చౌకి, పండిట్. దీన్ దయాళ్ ఉపాధ్యాయ జంక్షన్, బక్సార్, అరా స్టేషన్‌లలో ఆగుతాయని పేర్కొన్నారు.

## బంగారం వెండి ధరల్లో దిద్దుబాటు

బంగారం 9వేలు.వెండి 7వేల తగ్గుదల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



రికార్డు ధరలతో ఇటీవల ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు తాజాగా దిగొస్తున్నాయి. హైదరాబాద్‌లో బుధవారం పసిడి ధర భారీగా పడిపోయింది. క్రితం రోజుతో పోలిస్తే దాదాపు రూ. 9వేలకు పైగా తగ్గడం గమనార్హం. అటు వెండి ధర కూడా దిగొచ్చింది. బుధవారం సాయంత్రం 5 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 గ్రాముల మేలిమి 10 గ్రాముల పుత్తడి ధర రూ. 1,25,250కి పడిపోయింది. 22 క్యారెట్ల ధర రూ. 1,14,843గా ఉంది. ఇక వెండి ధర దాదాపు రూ. 7వేలు తగ్గింది. నేడు కేజీ వెండి ధర రూ. 1,58,000 పలుకుతోంది. వెండి ధర వారం రోజుల్లో దాదాపు రూ. 28వేలు తగ్గింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4,022 డాలర్లకు పడిపోయింది.

# తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

### సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు

### ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం

### నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

### బిసి రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ

### కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్‌పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

## మాగంటి సునీత నామినేషన్ సక్రమమే

### తిరస్కరించాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన ఇసి

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి మాగటి సునీత నామినేషన్ సక్రమంగానే ఉందని ఇసి ధృవీకరించింది. ఆమె నామినేషన్‌పై అభ్యంతరాలను కూడా తోసిపుచ్చింది. జూబ్లీహిల్స్‌లో విజయం సాధించేందుకు అధికార కాంగ్రెస్, సిట్టింగ్ సీట్‌లో మళ్లీ పాగా వేసేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆమె పిల్లలు సైతం ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఈ సమయంలో దివంగత నాయకుడు మాగంటి గోపీనాథ్ మొదటి భార్య తనయుడు ప్రద్యుమ్న బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. సునీత, మాగంటి గోపీనాథ్ అసలు భార్యా భర్తలే కాదని ఆరోపించారు. వీరిద్దరూ పెళ్లి చేసుకోలేదని, లివ్ ఇన్ రిలేషన్‌లో ఉన్నారంటూ బాంబ్ పేల్చారు. ఎన్నికల కమిషన్‌కు సునీత ఇచ్చిన అఫిడవిట్‌ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఈసీకి ప్రద్యుమ్న వినతి పత్రం అందజేశారు. బుధవారం నాడు ఇదే అంశంపై మీడియాతో మాట్లాడిన ప్రద్యుమ్న.. సునీత మాగంటి గోపీనాథ్ భార్య కాదన్నారు. తన తల్లి మాలినితో గోపీనాథ్‌కు విడాకులు కాలేదని ప్రద్యుమ్న చెప్పుకొచ్చారు. అంతేకాదు.. విడాకులు అవకుండానే గత ఎన్నికల సమయంలోనూ గోపీనాథ్ తన అఫిడవిట్‌లో భార్య స్థానంలో సునీత పేరును పేర్కొన్నట్లు ఆరోపించారు. ఈ అంశంపై ఈసీ చర్యలు తీసుకోవాలని ప్రద్యుమ్న కోరారు. కాగా, ఈ వ్యవహారంపై స్పందించిన ఎలక్షన్ కమిషన్.. మాగంటి గోపీనాథ్‌కు సునీత రెండో భార్య అవునా కాదా అనే విషయాన్ని తేల్చాల్సిన బాధ్యత తమది కాదని స్పష్టం చేసింది. ఈ వ్యవహారం కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుందని ఎన్నికల సంఘం అధికారులు పేర్కొన్నారు. దీంతో మాగంటి సునీత నామినేషన్‌కు లైన్ క్లియర్ అయ్యింది. అంతేకాదు.. ఆమె వేసిన నామినేషన్లను ఈసీ ఆమోదించింది.

## రవాణాశాఖలో ఎఐ సాంకేతికత అమలు

### షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన

### ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి

### అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

దిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

## బకాయిలు అడిగితే బ్లాక్‌మెయిల్ చేసినట్టా..?

### దౌర్భగ్యస్థితి కాంగ్రెస్ సర్కారు ..బండిసంజయ్ ఫైర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పెండింగ్ బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ లాగా సీఎం రేవంత్‌రెడ్డి ఫీల్ అవుతున్నారని, కనీసం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇతరత్రా పెండింగ్ బిల్లులు చెల్లించలేని స్థితిలో కాంగ్రెస్ సర్కారు ఉన్నదని కేంద్రమంత్రి బండిసంజయ్ ఫైర్ అయ్యారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు. బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# రెండేళ్లలో ఉస్మానియా ఆస్పత్రి పూర్తి

### ఆధునిక పద్ధతుల్లో అవసరాల మేరకు నిర్మాణాలు

### ఆస్పత్రికి అసవరమైన వైద్య పరికరాలు సిద్ధం చేయాలి

### ప్రజలకు ఇబ్బంది లేకుండా సమన్వయంతో ముందుకు సాగాలి

### అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



గోషామహల్ వద్ద చేపట్టిన ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పనుల వేగవంతానికి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. రానున్న వందేళ్ల అవసరాలకు తగిన సదుపాయాలతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి ఉండాలని.. ఆధునిక వైద్య పరికరాలతో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని వెల్లడించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి నిర్మాణ సమీక్ష చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచనలు చేశారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఆసుపత్రుల పనుల పర్యవేక్షణకు అధికారుల నియామకం జరిగిందన్నారు. వచ్చే జూన్ నాటికి అన్ని మెడికల్ కళాశాలలు, ఆసుపత్రుల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ట్రాఫిక్, భద్రతా ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని పోలీసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమావేశానికి సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాసరాజు, శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, హెల్త్ సెక్రటరీ క్రిస్టినా, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, ఎంఏ అండ్ యూడీ సెక్రటరీ ఇలంబర్తి, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దానం బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు

### మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దానం నాగేందర్ బహిరంగంగానే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో కొండా సురేఖ, కొండా సుస్మిత వివాదం ముగిసిపోయిందని క్లారిటీ ఇచ్చారు. టీపీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ తాజాగా మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో మా స్టార్ క్యాంపెయినర్ లిస్టులో దానం నాగేందర్ పేరు ఉంటే తప్పేంటి?. ముసుగులో గుద్దులాటలు అవసరం లేదు.. దానం నాగేందర్ సపోర్ట్ డైరెక్ట్ చేస్తున్నాడు. మా పార్టీకి మద్దతు ఇస్తే తప్పేంటి?. ఫిరాయింపుల అంశాన్ని స్పీకర్ చూసుకుంటారు. జీవన్ రెడ్డి చాలా రోజుల నుంచి అసంతృప్తితో ఉన్నారు. జీవన్ రెడ్డితో త్వరలోనే మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కొండా సుస్మిత వ్యాఖ్యలపై కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మళ్ళీ ఇలాంటివి జరగవని కొండా దంపతులు ముఖ్యమంత్రితో చెప్పారు. కొండా సురేఖ వివాదం ముగిసింది. రెండు మూడు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను ఢిల్లీ వెళ్తాం. డీసీసీల ఎంపిక పక్రియ పూర్తి చేస్తాం' అని చెప్పుకొచ్చారు.

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో స్పీడ్ పెంచిన ఈడీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో ఒక్కసారిగా సంచలనం రేకెత్తించిన సృష్టి ఫెర్టిలిటీ కేసుల్లో ఈడీ అధికారులు స్పీడ్ పెంచారు. ఇప్పటికే చంచల్‌గూడ మహిళా జైల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులు డాక్టర్ నమ్రత, కల్యాణి, సంతోష్, నందినిని ఈడీ అధికారులు విచారిస్తున్నారు. అలాగేఈ కేసులో ప్రధాన నిందితుడు డాక్టర్ నమ్రత కుమారుడు జయంత్‌కృష్ణను సైతం ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో భారీ ఎత్తున మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ అధికారులు అనుమానిస్తున్నారు. గతంలో సృష్టి ఫెర్టిలిటీకి సంబంధించిన వ్యవహారంలో మొత్తం తొమ్మిది ప్రాంతాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజస్థాన్‌కు చెందిన దంపతులు సికింద్రాబాద్ నార్త్ జోన్‌లోని గోపాలపురం పోలీసులను ఆశ్రయించి.. సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి వైద్యురాలి డాక్టర్ నమత్రపై ఫిర్యాదు చేశారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు సృష్టి ఫెర్టిలిటీ ఆసుపత్రి చేస్తున్న మోసాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయి. వారి వద్ద నుంచి రూ. 20 నుంచి 40 లక్షల వరకు నగదును డాక్టర్ నమత్రా వసూలు చేసినట్లు గుర్తించారు. ఇక అబార్షన్ కోసం వచ్చే మహిళలకు నగదు ఆశ చూపి.. వారి వద్ద నుంచి సైతం పిల్లలను కొనుగోలు చేసినట్లు సమాచారం. మొత్తం 86 మంది పిల్లలను విక్రయించడం ద్వారా.. రూ. 50 కోట్ల నగదు డాక్టర్ నమత్రా సంపాదించినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం నగదును హవాలా రూపంలో సేకరించింది. వీటితో భారీగా ఆస్తులు కొనుగోలు చేయడమే కాకుండా.. విదేశాలకు సైతం పెద్ద ఎత్తున హవాలా రూపంలో నగదు పంపినట్లు ఈడీ అధికారులు గుర్తించారు.ఆ క్రమంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు వ్యవహారం బహిర్గమైంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. ఈ సోదాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఐదు చోట్ల, విజయవాడ, విశాఖపట్నంలో రెండు చోట్ల సోదాలు చేపట్టారు.


## గాలి మాటలతో ఎంతకాలం మోసం

### మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు,



ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# భారత్‌పై సుంకాలు తగ్గించే యోచన

## ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై అమెరికా ఆసక్తి



**వాషింగ్టన్,**

సుంకాలను తగ్గించేందుకు భారత్ అమెరికాల మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరనుంది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన వాణిజ్య ఒప్పందానికి భారత్-అమెరికాలు చాలా దగ్గరగా ఉన్నాయని, దీంతో భారత దిగుమతులపై అమెరికా సుంకాలు 50శాతం నుండి 15 నుండి 16శాతానికి తగ్గనున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇంధనం, వ్యవసాయంపై ఆధారపడిన ఈ ఒప్పందంతో, క్రమంగా భారత్ రష్యా నుండి ముడి చమురు దిగుమతులు తగ్గించుకునే అవకాశం ఉందని తెలిపాయి. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ ఈ అంశంపై బుధవారం జాతీయ మీడియాలో ఒక కథనం ప్రచురితమైంది. అమెరికాతో చర్చల్లో భాగంగా, జన్యుపరంగా మార్పులు చేయని మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచడానికి భారత్ అనుమతించే అవకాశం ఉందని ఆ కథనం పేర్కొంది. ఈ ఒప్పందంలో సుంకాలు మరియు మార్కెట్ యాక్సెస్‌ను క్రమానుగతంగా సమీక్షించే యంత్రాంగం కూడా ఉండవచ్చని తెలిపింది. ఈ నెలలో జరగనున్న ఏసియన్ శిఖరాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే అవకాశం ఉందని నివేదించింది. భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ, వైట్‌హౌస్ స్పందించాల్సి వుంది. మంగళవారం భారత ప్రధాని మోడీతో మాట్లాడానని, ఎక్కువగా వాణిజ్యంపై దృష్టిసారించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇంధనంపై కూడా చర్చలు జరిపామని ఆయన అన్నారు. రష్యా నుండి భారత్ చమురు కొనుగోళ్లను పరిమితం చేస్తుందని మోడీ తనకు హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. అయితే ట్రంప్, తాను చర్చలు జరిపామని మోడీ కూడా స్పష్టం చేశారు. చర్చలకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

# మహిళలను ఉగ్రకుట్రలోకి లాగే యత్నం

## ఉగ్రవాదంపై జైషే ఆన్‌లైన్ కోర్సులకు ప్లాన్

## పలు జాతీయ మీడియాల్లో కథనాలు

**ఇస్లామాబాద్,**

మహిళలను మతపరమైన ఉగ్రవాదంలోకి లాక్కొచ్చేందుకు జిహాదీ గ్రూపులు కొత్త స్కెచ్ వేస్తున్నాయి. దీంతో తమ ఉగ్రముఠాను విస్తరించాలన్న కుట్రలతో పనిచేస్తున్నట్లు సమాచారం. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తమ నెట్‌వర్క్‌ను విస్తరించుకునేందుకు తొలిసారి ప్రత్యేకంగా జైషే మహిళా బ్రిగేడ్‌ను ఏర్పాటుచేసినట్లు ఇటీవల నిఘా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పాటైన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు నిఘా వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు తెలిపాయి. ఈ కోర్సుకు 'తౌఫత్ అల్ ముమినాత్'గా పేరు పెట్టినట్లు తెలుస్తోంది. జైషే చీఫ్ మసూద్ అజార్ చె÷-లలెళ్లు సాదియా అజార్, సమైరా అజార్ దీనికి నాయకత్వం వహిస్తున్నారు. ఆపరేషన్ సిందూర్



సమయంలో బహవల్‌పూర్‌లోని జైషే ప్రధాన కేంద్రంపై భారత్ బాంబులు జారవిడిచిన సంగతి తెలిసిందే. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10 మంది మృతి చెందారు. మృతుల్లో మసూద్ బావ, సాదియా భర్త యూసఫ్ అజార్ కూడా ఉన్నాడు. కాగా మసూద్ మరో సోదరి సమైరా భర్త.. పుల్వామా ఉగ్రదాడి కుట్రదారు ఉమర్ ఫరూక్ గతంలో భారత భద్రతా దళాల ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ప్రస్తుతం వీరిరువురూ మహిళా బ్రిగేడ్ సభ్యులకు ఆన్‌లైన్ కోర్సుల్లో మతపరమైన, జిహాద్‌కు సంబంధించిన పాఠాలను బోధించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇతర మహిళలను కూడా ఉగ్రవాదం వైపు ఆకర్షించడానికి ఈ బ్రిగేడ్ సభ్యులు పని చేస్తున్నట్లు తెలిపాయి. ఈ మహిళ బ్రిగేడ్‌లో జైషే కమాండర్ల భార్యలతో పాటు బహవల్‌పూర్, కరాచీ, ముజఫరాబాద్, కోట్లీ, హరీపూర్ వంటి ప్రాంతాల్లో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలను సభ్యులుగా నియమించు కున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8 నుంచి సెషన్లు ప్రారంభం కానున్నాయని.. ఇందులోభాగంగా ప్రతిరోజు 40నిమిషాల పాటు మసూద్ చె÷-లలెళ్లు, కమాండర్ల కుటుంబసభ్యులు మహిళలకు పాఠాలు బోధిస్తారని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకోసం మహిళా బ్రిగేడ్‌లోని సభ్యుల నుంచి కొంత మొత్తంలో విరాళాలు కూడా సేకరిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త మహిళా బ్రిగేడ్ భారత్‌లో తన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ఇటీవల నిఘా వర్గాలు హెచ్చరించాయి. సోషల్ మీడియా, ఆన్‌లైన్ నెట్‌వర్క్‌లతో జమ్మూకశ్మీర్, యూపీ వంటి ప్రాంతాల్లో మహిళలను ఈ బ్రిగేడ్‌లో చేరేలా ఆకర్షించే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించడంతో భారత అధికారులు అప్రమత్తమైనట్లు సమాచారం.

# ఆరువేలు తగ్గిన బంగారం ధరం

## అంతర్జాతీయ పరిణామాలతో తగ్గుదల



**హైదరాబాద్,**


రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. ఒక్క రోజులోనే ఆరు వేల రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెటర్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం రూ.1, 27, 200కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 16, 600కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్ (31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది. 4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రూ.2 వేలు తగ్గి రూ.1.80 లక్షలకు చేరుకున్నాయి. 2013 తర్వాత ఈ రెండు లోహాలు ఒక్క రోజులో ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. ఈ రెండు లోహాలు గరిష్టాలకు చేరువు కావడం, అంతర్జాతీయంగా డాలర్ తిరిగి బలోపేతం కావడం, పలు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లబడడం అంతర్జాతీయ విపణిలో బంగారం ధర పతనానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మంగళవారంతో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.6 వేలు తగ్గింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మరోవైపు విజయవాడలో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,200కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,600కు చేరుకుంది. కిలో వెండి ధర రూ.1,62,000కు చేరుకుంది.

# అంతుచిక్కని ప్యారిస్ మ్యూజియం చోరీ

## రూ.895 కోట్లు విలువైప పురాతన వస్తువులు మాయం

**ప్యారిస్,**

ఫ్రాన్స్‌లో ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో చోరీ ఘటన యావత్ ప్రపంచాన్ని షాక్‌కు గురిచేసింది. అత్యంత భద్రత కలిగిన ఈ మ్యూజియంలోకి చొరబడిన దుండగులు కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు దొంగలించి పరారయ్యారు. చోరీ అయిన నగల విలువ దాదాపు రూ.895 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓ వైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడి నుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరుకు రవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. వీరు వెళ్తుండగా.. అందులోని ఓ ఆభరణం మ్యూజియం బయట పడిపోయింది. మిగతా ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు దాదాపు 100 మందితో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ



దొంగతనం చేసింది ఎవరనేది ఇంతవరకూ తేలలేదు. అయితే కరుడు గట్టిన దొంగల ముఠా పింక్ పాంథర్స్ పని అయి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ చోరీకి పాల్పడింది పింక్ పాంథర్స్ గ్యాంగ్ అని చెప్పేందుకు ఎలాంటి ఆధారాల్లేనప్పటికీ చోరీ జరిగిన తీరు ఆ ముఠాను గుర్తుకుతెస్తోంది. వీరు గప్‌చుప్‌గా వస్తారు. ఎలాంటి తొట్రుపాటు లేకుండా పని ముగించుకొని వెళ్లిపోతారు. మ్యూజియంలో చోరీకి పాల్పడిన వారు దొంగతనాల్లో ప్రొఫెషనల్స్‌గా కన్పించారు. ఇంతవరకూ వారి ఆచూకీ దొరకలేదు. పక్కా సమాచారం, ప్రణాళికతో దొంగతనానికి పాల్పడటం చూస్తుంటే పింక్ పాంథర్స్ పనే అనిపిస్తోంది అని ఫ్రాన్స్ స్క్వాడ్ బ్యూ'ది స్వీనీ' మాజీ చీఫ్ బ్యారీ ఫిలిప్స్ అభిప్రాయపడ్డారు. ఈ దొంగల ముఠా గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారీ చోరీలకు పాల్పడింది. అందరూ చూస్తుండగానే దొంగతనాలు చేయడం వీరి నైజం. కేవలం ఆభరణాలు, వజ్రాలనే దోచుకుంటారు. ఇప్పటివరకు 35 దేశాల్లో దాదాపు 500 మిలియన్ డాలర్ల ఆభరణాలను ఈ గ్యాంగ్ దొంగిలించినట్లు ఆధారాలున్నాయి. వీరి ముఠాలో ఎక్కువ మంది తూర్పు ఐరోపా దేశస్థులే ఉంటారు. కొన్ని రంగాల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులను రిక్రూట్ చేసుకుని చోరీలకు పాల్పడుతుంటారు. 1990ల్లో జరిగిన బోస్నియా యుద్ధంలో పాల్గొన్న సెర్బియన్ స్పెషల్ ఫోర్సెస్ సభ్యులు కూడా ఈ ముఠాలో ఉన్నట్లు గతంలో ఇంటర్‌పోల్ గుర్తించింది. మాజీ సైనికులు కావడంతో మిలిటరీ తరహా క్రమశిక్షణతో ఎ÷-లానింగ్ చేయడం ఈ గ్యాంగ్ అలవాటు. టార్గెట్ చేసే ప్రాంతంపై ముందుగానే నిఘా ఉంచుతారు. ఆ తర్వాత పథక రచన చేస్తారు. ఒకసారి చోరీ పూర్తయిన తర్వాత వెంటనే నకిలీ పాస్‌పోర్టులతో దేశం దాటేస్తారు. వీరికి అంతర్జాతీయంగా నెట్‌వర్క్ ఉంది. దొంగతనం చేసిన ఆభరణాలు, వజ్రాలను కరిగించడం లేదా వాటి ఆకృతి మార్చి మార్కెట్లో విక్రయిస్తుంటారని గత దర్యాప్తుల్లో తేలింది. ఓసారి ఈ పింక్ పాంథర్స్ గ్యాంగ్ దుబాయ్‌లోని ఓ మాల్‌లో చోరీకి పాల్పడింది. ఆ మాల్‌లోని నగల దుకాణంలోకి కార్లతో దూసుకెళ్లి చేతికందినన్ని వజ్రాలు, ఆభరణాలు తీసుకుని కేవలం 45 సెకన్లలో అక్కడి నుంచి పరారయ్యారు. జపాన్, బ్రిటన్ చరిత్రల్లోనే అతిపెద్ద నగల చోరీకి పాల్పడింది ఈ గ్యాంగే. ప్రముఖ హాలీవుడ్ చిత్రం పింక్ పాంథర్‌లో చూపించిన ఓ ట్రిక్‌లాంటిదే చేసి 2003లో లండన్‌లోని ఓ నగల దుకాణంలో వజ్రాలను చోరీ చేశారు. అప్పటి నుంచి ఈ గ్యాంగ్‌కు పింక్ పాంథర్ అని పేరొచ్చింది.

# రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

**వేములవాడ,**

కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రచార సాధనాలు పెరిగాయని, ముందస్తు సమాచారం ఇచ్చి ఆలయాన్ని మూసివేస్తే బాగుంటుంది కదా అని భక్తుల అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా భక్తులు ఉత్తర ద్వారం వద్ద చేరుకొని ఉన్న కాస్త భక్తులైన దర్శించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడ్డారు. అధికారుల ఆదేశాల మేరకే భక్తులను నిలిపివేశామని భద్రత సిబ్బంది వెల్లడించడంతో గంటల తరబడి భక్తులు అవకాశం కోసం ఎదురు చూశారు. ఇక చేసేదేమీ లేక కొందరు భక్తులు బయట నుండే స్వామి వారికి దండం పెట్టి వెను తిరిగారు. మరోవైపు ఆలయంలో భక్తుల దర్శనాల నిలిపివేతపై స్పష్టమైన ప్రకటన ఇప్పటివరకు అధికారికంగా ఇవ్వకపోగా, గందరగోళాల మధ్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



# హరీశ్‌రావును విమర్శిస్తే ఊరుకోం

## ఎన్నికల హామీలు అమలు చేయాలి : గ్యాదరి కిశోర్

**హైదరాబాద్,**



: హామీలు అమలు చేయడం చేతకాదు గానీ, ప్రతిపక్షాలపైనే విమర్శలు చేయడం చేతనేతదా అని మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాలు విసరడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. సొల్లు లక్ష్మణ్, దున్నపోతు అని అన్నా కూడా స్పందించని వ్యక్తి.. ఇవాళ హరీశ్‌రావుకు సవాలు విసరడం సిగ్గుచేటని విమర్శించారు. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా నీతులు చెబుతున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గ్యాదరి కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ కేబినెట్‌లో జరిగిన విషయాలపై మాత్రమే హరీశ్‌రావు మాట్లాడారని తెలిపారు. హరీశ్‌రావు కాలి గోటికి సరిపోని వాళ్లు కూడా సవాలు విసురుతున్నారని మండిపడ్డారు. అడ్లూరి లక్ష్మణ్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడారని అన్నారు. మంత్రి అడ్లూరిని పట్టుకుని మరో మంత్రి పొన్నం ప్రభాకర్ దున్నపోతు అన్నప్పటికీ స్పందించలేదని అన్నారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై గుడికి వెళ్లి ప్రమాణం చేస్తావా అని సవాలు విసిరారు. గజినీ మహ్మద్‌లాగా ఐదుసార్లు పోటీ చేశాక అడ్లూరి లక్ష్మణ్ గెలిచి.. చివరకు మంత్రి అయ్యారని అన్నారు. నియోజకవర్గంలో అడ్లూరి లక్ష్మణ్‌ను సొల్లు లక్ష్మణ్ అని అంటారని.. నువ్వు చెప్పే సొల్లు మేం వినాలా అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులకు గన్‌మెన్లను ఎందుకు ఇస్తారని ఆమె అడిగారని తెలిపారు. డెక్కన్ సిమెంట్ కమీషన్ల కోసమే గొడవంతా జరిగిందని.. దీనిపై సీఎం పిలిచి సెటిల్‌మెంట్ చేయలేదా అని నిలదీశారు. రోహిన్ రెడ్డి, కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ఇద్దరూ కలిసి తుపాకీ పెట్టి బెదిరించారని కొండా సురేఖ కుమార్తె చెప్పారని.. ఇంతకు ఆ తుపాకీ ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. ఇంత చేస్తున్న మీది దండుపాళ్యం బ్యాచ్ కాకపోతే ఇంకేటని నిలదీశారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పీటీసీగా పోటీ చేస్తే వంకాయ గుర్తుపై 100 ఓట్లు వచ్చాయని గ్యాదరి కిశోర్ కుమార్ తెలిపారు. చామల ఒక చీటర్ అని.. రాహుల్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తే.. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వీళ్లంతా ఓటీపీ ఎంపీ, ఎమ్మెల్యేలు అని.. ఒక్కసారి మాత్రమే గెలిచారని.. మళ్లీ గెలవరని పేర్కొన్నారు. ఇదంతా చూస్తుంటే ఆలీబాబా 40 మంది దొంగలు కాదు.. సీఎం .. ఆ నలుగురు దొంగల్లా అనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఇకపై హరీశ్‌రావు మీద మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడండి అని హెచ్చరించారు. మీరు ఒక్కటంటే మేం వంద అంటామని అన్నారు.

# రౌడీషీటర్ వేధింపులతో యువతి ఆత్మహత్య

**ఖమ్మం,**

తన కోరిక తీర్చాలని కొంతకాలంగా వెంటపడటమే కాకుండా.. రెచ్చిపోయి బలవంతం చేయబోవడంతో మనస్తాపం చెందిన ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం పంచాయతీ జగ్యాతండాకు చెందని బోడ సుశీల(28)పై ఆమె ఇంటి ఎదురుగా ఉండే రౌడీ షీటర్ ధరావత్ వినయ్ కొంతకాలంగా కన్నేశాడు. ఆమెను తరచూ వేధింపులకు గురిచేసేవాడు. ఈ క్రమంలో పత్తి తీసేందుకు సుశీల మరో మహిళతో కలిసి సోమవారం నాడు కొణిజర్ల మండలం అమ్మపాలెం వెళ్లింది. అక్కడ సుశీలను గమనించిన రౌడీషీటర్ ధరావత్ వినయ్ ఆమె దగ్గరకు వెళ్లాడు. తన కోరిక తీర్చాలని వేధింపులకు దిగాడు. సుశీల ప్రతిఘటించడంతో ఆమెపై దాడికి పాల్పడి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో మనస్తాపం చెందిన సుశీల ఇంటికి వచ్చిన తర్వాత ఉరేసుకుంది. వినయ్ వేధింపుల వల్లే తన భార్య ఆత్మహత్య చేసుకుందని సుశీల భర్త శివకుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉంటే సుశీల మృతిపై ఆమె బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సుశీల ఒంటిపై గాయాలు ఉన్నాయని, శవపరీక్షలో వాటిని పరిగణనలోకి తీసుకోలేదని, ఉరేసుకుని మరణించిందని మాత్రమే వైద్యులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఆందోళనకు దిగారు.

# మంచినీటి సరఫరాకు అంతరాయం

**హైదరాబాద్,**

మంచి నీటి సరఫరా పైప్‌లైన్ మరమ్మతులు, లీకేజీ, సింగూరు ప్రాజెక్టుకు సంబంధించిన పైప్‌లైన్‌లో సమస్యలు వంటి వివిధ కారణాలతో హైదరాబాద్ పరిధిలో పలుచోట్ల మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతూనే ఉంది. తాజాగా కోదండాపూర్ నుంచి గొడకొండ్ల వరకు ఉన్న హైదరాబాద్ మహానగరానికి మంచినీటిని సరఫరా చేస్తున్న కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ (కేడీడబ్ల్యూఎస్పీ) ఫేజ్- 1 సంబందించిన పైప్ లైన్ కు అత్యవసర మరమ్మత్తు పనులను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు కృష్ణ డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్ట్ ఫేజ్ 1కింద ఉన్న రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. దీంతో కొన్ని ప్రాంతాల వారు ముఖ్యంగా సైదాబాద్, సంతోష్ నగర్, బొగ్గుల కుంట, నల్ల కుంట వంటి అనేక ప్రాంతాలు నీటి కొరతను ఎదుర్కొనున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !

**హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించడం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం.**

ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్ట్రానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెళి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రపద్రేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే




రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడంమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పుడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పుడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

# తేమశాతం తగ్గించేది ఎలా..?

**పత్తి రైతుకు సహకరించని ప్రకృతి**

**ఆరబెట్టే పరిస్థితి లేక ఆందోళన**

**12శాతం మించితే కొనుగోలు చేయమంటున్న సీసీఐ**

**మద్దతు ధరపై రైతుల్లో గుబులు**

**24 నుండి కొనుగోళ్ల ప్రారంభం**

**నల్గొండ జిల్లాలోని ఓ రైతు 16 ఎకరాల్లో పత్తి సాగు చేశాడు. వారం క్రితం మొదటి తీతలో 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. పూర్తిగా ఆరబెట్టి నాణ్యమైన పత్తిని సీసీఐకి విక్రయించి మద్దతు ధర పొందాలనుకుం టున్నాడు. బుధవారం ఉదయం ఇలా ఆరుబయట ఆరబెట్టాడు. ఉన్నట్టుండి వాతావరణంలో మార్పు రావడం, వర్షం కురిసే పరిస్థితులు కనిపించడంతో ఇంట్లోకి తరలించి నిల్వ చేశాడు. ఈ పరిస్థితుల్లో సహజంగానే పత్తిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో ఎలా ఆరబెట్టాలనే చింత ఇతనిలో కనిపిస్తోంది. ప్రస్తుతం దిగుబడి చేతికొచ్చి పంటను విక్రయించాలనుకుంటున్న రైతులందరిదీ ఇదే పరిస్థితి.**

అక్షరకలం నల్గొండ

పత్తిలో 8 శాతం తేమ ఉంటేనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలుకు రూ.8,110 ఇస్తామని సీసీఐ వెల్లడించింది. ప్రతీ అదనపు శాతానికి రూ.81 కోత ఉంటుందని ఇప్పటికే పేర్కొంది. అది కూడా 12 శాతం వరకే. అంతకుమించితే కొనుగోలు చేసేది లేదని స్పష్టం చేస్తుంది. ఇదే ఇప్పుడు పత్తి రైతు మదిని తొలుస్తుంది. అరబెడదామంటే అనువైన పరిస్థితులు లేవు.. వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని వర్షాలు కురుస్తుండడంతో గుబులు చెందుతున్నాడు. ఈ పరిస్థితుల్లో పత్తిని ఆరబెట్టేదెలా అనే ఆలోచనలో పడ్డాడు. మరోవైపు ఇంట్లో నిల్వ చేస్తే తేమ శాతం అంతకంతకు పెరుగుతుంది.

## 24 నుంచి కొనుగోళ్లు..

నల్గొండ జిల్లాలో పత్తి కొనుగోళ్లు ఈ నెల 24 నుంచి ప్రారంభిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్లో సిసిఐ 23 పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ మొదట 9 కేంద్రాలలో ప్రారంభించనున్నారు. మిగతా కేంద్రాల్లో వచ్చేనెల మొదటివారం లో కొనుగోలు ప్రారంభించాలని అధికారులు సన్నద్ధమవుతున్నారు. రైతులు పత్తిని ఇంటి వద్దనే



ఆరబెట్టి తేమ 8 శాతం మించకుండా యార్డుకు రావాలని అధికారులు చెబుతున్నారు.

## అందుబాటులోకి స్లాట్ బుకింగ్...



ఈ పత్తి కొనుగోళ్ల సీజన్ నుంచి సీసీఐ కపాస్ కిసాన్ యాప్ ను అమలులోకి తీసుకొస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా రైతులు తమ పత్తిని సీసీఐకి అమ్మాలంటే ఖచ్చితంగా మార్కెట్ యార్డుకు రాకముందే యాప్ ద్వారా జిన్నింగ్ మిల్లు ఎంపిక చేసుకొని స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. అందులో తేది నిర్ధారణ చేసుకున్న తర్వాతే యార్డుకు రావాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. మొదట పత్తి కొనుగోళ్లు నల్గొండ జిల్లాలోని తిప్పర్తి మండల కేంద్రంలో ప్రారంభించేందుకు అధికారులు సలహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 24 నుంచి స్లాట్ బుకింగ్ అందుబాటులోకి రానున్నట్లు సీసీఐ ప్రకటించింది.

## బహిరంగ మార్కెట్లో రూ.6,500 వరకే..

తేమ కారణంగా సీసీఐ పత్తిని రైతు వద్ద కొనుగోలు చేయకపోతే బహిరంగ మార్కెట్లో అమ్ముదామంటే అనువైన ధర లేదు. ప్రస్తుతం క్వింటాలుకు రూ.6500 వరకే పలుకుతోంది. మద్దతు ధరకు ఇది రూ.1,610 వ్యత్యాసం. ఈ పరిస్థితుల్లో తేమ విషయంలో రైతుల్లో గుబులు మొదలైంది. భారీ వర్షాల కారణంగా అంతంత మాత్రంగానే దిగుబడులు రావడంతో మద్దతు ధరతో నైనా కోలుకుందామని అనుకుంటున్న రైతులకు ఇది ఆశనిపాతంలా మారింది.

## తేమశాతానికి ధర...

తేమశాతం 8 ఉంటే ధర రూ 8,110, తేమ శాతం 9 ఉంటే 8,028 రూపాయలు, 10 శాతం ఉంటే 7,947.80 రూపాయలు, 11 శాతం ఉంటే 7,866.70 రూపాయలు, 12 శాతం తేమ ఉంటే 7,785.60 రూపాయలు చెల్లిస్తారు. 12 శాతం పైబడి తేమ ఉంటే కొనుగోలు చేయరు.

## జిల్లాలో సాగు...

నల్లగొండ జిల్లాలో మొత్తం 568778 ఎకరాలలో సాగు చేశారు. దిగుబడి 572395 మెట్రిక్ టన్నులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. మద్దతు ధర క్వింటాలకు రూ.8,110 చెల్లించనున్నారు.

## నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలి...ఛాయాదేవి (నల్లగొండ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి)



ప్రభుత్వం నిర్ణయించిన ధరకు, బయటి ధరకు వ్యత్యాసం ఎక్కువగా ఉంది. రైతులు నాణ్యత గల పత్తిని మార్కెట్ కి తీసుకువచ్చి లాభం పొందాలి. ప్రతి శని, ఆదివారాల్లో మార్కెట్ యార్డు బంద్ ఉంటుంది. ఈ విషయాన్ని రైతులు గమనించాలి. జిల్లా యంత్రాంగానికి, మార్కెటింగ్ అధికారులు, సీసీఐవారికి సహకరించాలి. పత్తిని పూర్తిగా ఆరబెట్టి తర్వాతే మార్కెట్ కు తీసుకురావాలి. మద్దతు ధర పొందాలి. కపాస్ కిసాన్ యాప్లో స్లాట్ బుకింగ్ చేసుకొని తేది నిర్ధారణ తర్వాతే రైతు పత్తిని విక్రయించేందుకు మార్కెట్ కు రావాలి.

# రోడ్డుకు ఇరు వైపుల చెట్ల తొలగింపు

**వలిగొండ అక్టోబర్ 22 అక్షరకలం:**

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామం నుండి వలిగొండకి వెళ్ళే దారిలో మలుపుల వద్ద రోడ్డుకు ఇరువైపులా గుబురుగా పెరిగిన చెట్లు, కొమ్మలు,ముళ్లకంపలతో ప్రమాదాలు జరుగకుండా నిరోధించేందుకు,బుధవారం రెడ్లరేపాక గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు బందారపు నవీన్ తన స్వంత ఖర్చులతో జేసీబీని తెప్పించి రెడ్లరేపాక నుండి దాసిరెడ్డిగూడెం కల్వర్టు వరకు రోడ్డులో అడ్డుగా ఉన్న చెట్లు,కొమ్మలు, ముళ్లకంపలను తొలగింపజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా చెట్ల కొమ్మలు పెరగడం వల్ల,పలు




సందర్భాల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని .ఇటీవల కొన్ని ప్రమాదాలు చోటుచేసుకోవడంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారన్నారు. కాగా బందారపు నవీన్ పనితీరును పలువురు అభినందిస్తున్నారు..

# వేడెక్కిన జూబ్లీహిల్స్ ప్రచారం

**హైదరాబాద్,**

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ర్యాలీ సభలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను విమర్శించారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. ఏయ్ బిడ్డా? జూబ్లిహిల్స్ కిషన్ రెడ్డి అడ్డా అంటూ ప్రారంభించిన ఆయన.. కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే అని ఆయన విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి ప్రజలను దోచుకుంటున్నాయని ఆయన ఆరోపించారు.. ఈ రెండు పార్టీల పాలనలో జూబ్లిహిల్స్ ప్రజలకు ఒరిగిందేమిటి? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై దాడులు జరిగినా పోలీసులు పట్టించుకోవడం లేదని, అయితే హరీష్ రావు చెప్పగానే ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయన్నారు. అసదుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్‌కు మద్దతిస్తే, ఆయన తమ్ముడు బీఆర్ఎస్‌కు వత్తాసు పలుకుతున్నారని, బీజేపీని ఓడించడమే మజ్లిస్ పార్టీ ప్రధాన లక్ష్యమని సంజయ్ వ్యాఖ్యానించారు. జూబ్లిహిల్స్‌లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయడం లేదు? ఈ రెండు పార్టీలతో చేసుకున్న బేరసారాలే నిదర్శనం అని ఆయన అన్నారు. బీజేపీ గెలిస్తేనే కేంద్ర నిధులతో జూబ్లిహిల్స్ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. కిషన్ రెడ్డి మరిన్ని నిధులు తెచ్చి హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తారు. కానీ కాంగ్రెస్ గెలిస్తే బంజారాహిల్స్ పెద్దమ్మతల్లి స్థలాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేసేలా ఒప్పందాలు కుదుర్చుకుంటారని సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పై కోపంతో బీఆర్ఎస్‌కు ఓటేయడం అంటే రెండు పార్టీలకీ బలమిచ్చినట్లేనని అన్నారు. బీజేపీని గెలిపించండి? ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ చీఫ్ రామచందర్ రావు, గౌతమ్ రావు, పాయల్ శంకర్ తదితర నేతలు హాజరయ్యారు.

# సకాలంలో ధాన్యం కొనుగోళ్లు

## రైతులకు కలెక్టర్ వినయ్ హామీ

**నిజామాబాద్,**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లిలో వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. సకాలంలో ధాన్యం సేకరణ చేపట్టాలని అన్నారు. ద్దతు ధరలు చెల్లంచి ధాన్యం సేకరించాలన్నారు. రైతులు కూడా తేమలేకుండా అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహ, ఎమ్మార్వో విట్టల్ పాల్గొన్నారు. ఇదిలావుంటే ధర్పల్లి మండలంలోని వాడి, మద్దుల్ తండా, హోన్నజీపేట్, ఇందల్ వాయి మండలాల్లోని చంద్రాయన్ పల్లి, నల్లవెల్లి, గన్నారం గ్రామాల్లో సోమవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి వర్షం కురిసింది. ఈ వానకు కొనుగోలు కేంద్రాల్లో అరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కోత దశకు చేరిన వరి పంట నేలకొరిగింది. చేతికి అందిన పంట కాస్త వర్షానికి తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కర్షకులు కోరుతున్నారు. తమను ఆదుకోవాలని అధికారులను వేడుకున్నారు.

# పాములవాగు వంతెన పునరుద్ధరణ

## ప్రారంభమైన బస్సుల రాకపోకలు

**కామారెడ్డి,**

ఇటీవల భారీ వర్షాలతో వచ్చిన వరదలకు కొట్టుకు పోయిన వంతెన పునరుద్దరించారు. దీంతో వంతెనపై మళ్లీ రాకపోకలు ప్రారంభం అయ్యాయి. పాములవాగు వంతెన పనులు పూర్తి చేసి ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి వైపునకు బస్సులను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఎల్లారెడ్డి నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి బస్సులు వెళ్లే మార్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పాములవాగు వంతెన కొట్టుకపోయింది. దీంతో ఈ మార్గంలో ఆర్టీసీ అధికారులు బస్సులను నిలిపేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## నఖ్వీపై చర్యలు తీసుకోనున్న బీసీసీఐ!!

ఆసియా కప్ ముగిసి చాలా కాలమైంది. ఇంత వరకు ట్రోఫీ మాత్రం భారత్‌కు రాలేదు. తన చేతుల మీదుగా తీసుకోలేదని మొండికేసిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ భారత్‌కు ట్రోఫీ ఇచ్చేందుకు అంగీకరించలేదు. తనతోపాటే తీసుకెళ్లిపోయారు. దీంతో ఈ వివాదం ఇంకా ముగిసిపోలేదు. భారత్ పలు రకాలుగా ఆయన్ని సంప్రదిస్తుంటే షరతులతో ఇచ్చేందుకు అంగీకరించారు. తన చేతుల మీదుగా తీసుకుంటేనే ఇస్తానని చెబుతున్నారు. దీంతో భారత్ మరిన్ని చర్యలు సిద్ధమవుతోంది. ట్రోఫీ వివాదంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో, బీసీసీఐ తదుపరి ఐసీసీ సమావేశంలో ఈ విషయంలో అంతర్జాతీయ బోర్డు జోక్యం చేసుకోవాలని కోరవచ్చు. బీసీసీఐ గత వారంలో ఒక లేఖను పంపిందని సమాచారం, అందులో ట్రోఫీని భారత జట్టుకు ఇవ్వాలని కోరారు, అయితే నఖ్వీ నుంచి ఎటువంటి



సమాధానం రాలేదు. టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వాలి లేదా త్వరలో జరగనున్న ఐసీసీ సమావేశంలో ఈ సమస్యను లేవనెత్తుతామని బీసీసీఐ స్పష్టం చేసింది. ఏషియా కప్ ట్రోఫీ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంది, అక్కడ అది ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ కార్యాలయంలో ఏసీసీ ఉంచారు. ఒక మీడియా నివేదికలో, బీసీసీఐకార్యదర్శి దేవ్జిత్ సైకియా మాట్లాడుతూ, భారత బోర్డు చట్టపరంగా ఒక్కో అడుగు వేస్తోందని చెప్పారు. ఏషియా కప్ ఫైనల్‌లో భారత జట్టు పాకిస్తాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన తర్వాత మొహ్సిన్ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోడానికి నిరాకరించడంతో ఈ వివాదం ప్రారంభమైంది. కొంత సమయం తరువాత, మొహ్సిన్ నక్వీ ట్రోఫీని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొన్ని వారాల క్రితం సెప్టెంబర్ 30న ఏసీసీ సమావేశం జరిగింది, ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా భారతదేశానికి ప్రతినిధిగా



ఉన్నారు, అతను ప్రస్తుతం బీసీసీఐ ఉపాధ్యక్షుడు కూడా. ఆ సమావేశంలో రాజీవ్ శుక్లా మాట్లాడుతూ ట్రోఫీ ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ ఆస్తి అని, కాబట్టి నఖ్వీ వ్యక్తిగతంగా ట్రోఫీని మైదానం నుంచి తీసుకెళ్లే హక్కు లేదని అన్నారు. బోర్డు సభ్యుల ముందు క్షమాపణ చెప్పిన తర్వాత కూడా, అతను టీమ్ ఇండియాకు ట్రోఫీని ఇవ్వడానికి నిరాకరించాడు. టీమ్ ఇండియా ట్రోఫీని తీసుకెళ్లాలనుకుంటే, వారు నేరుగా దుబాయ్‌లోని కార్యాలయానికి వచ్చి అతని చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవాలని ఆయన షరతులు పెడుతున్నారు. వీటికి టీమిండియా, బీసీసీఐ అంగీకరించడం లేదు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ అమాయకులైన ప్రజలను పొట్టన పెట్టుకుంటుందని, జమ్మూకశ్మీర్‌లో జరిగిన దాడులు ఉదాహరణగా చూపిస్తూ ఆసియా కప్‌లో పాకిస్తాన్ క్రికెటర్లతో మాట, చేతులు కలపడానికి నిరాకరించింది. అంతేకాకుండా ఆ దేశానికి చెందిన నఖ్వీ చేతుల మీదుగా కూడా ట్రోఫీ అందుకోలేదు. దీన్ని మనసులో పెట్టుకొనే నఖ్వీ తనకు నచ్చినట్టు చేస్తున్నారు. ట్రోఫీని భారత్‌కు ఇవ్వకుండా అడ్డం పడుతున్నారు.

## ఘనంగా దీపావళి జరుపుకున్న భారత క్రికెటర్లు

దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. భారత క్రికెటర్లు సైతం ఈ దీపావళిని ప్రత్యేకంగా జరుపుకున్నారు. దీపావళి సందర్భంగా క్రికెట్ దిగ్గజాలు తమ అభిమానులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఐసీసీ ఛైర్మన్ జై షా సహా పలువురు ప్రముఖ క్రికెటర్లు ఉన్నారు. అదే సమయంలో ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న విరాట్ కోహ్లీ దీపావళి సందర్భంగా ప్రత్యేక మెస్సేజ్ ఇచ్చారు. భారత వన్డే జట్టు వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్, "అందరికీ దీపావళి శుభాకాంక్షలు! అని ఎక్స్ లో పోస్ట్ చేశాడు. మీ జీవితం వెలుగులు, ప్రేమ,



అమిత ఆనందంతో నిండి ఉండాలి" అని రాసుకొచ్చాడు..భారత జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ "వెలుగు, ఆనందం ఉంటే చాలా సానుకూలత. మీ అందరికీ దీపావళి శుభాకాంక్షలు!" అని శుభాకాంక్షలు తెలిపాడు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటిలోనూ వెలుగు ప్రకాశింపజేయాలి, ప్రతి హృదయంలో శాంతి, ఆనందం నివసిస్తుంది అని పోస్ట్ చేశారు. భారత మాజీ క్రికెటర్ వివిఎస్ లక్ష్మణ్ ఇలా పోస్ట్ చేశారు. దీపావళి దివ్య కాంతి మీ జీవితాలను శాంతి, శ్రేయస్సు, ఆనందంతో ప్రకాశింపజేస్తుంది. మీ అందరికీ ప్రకాశవంతమైన, అందమైన దీపావళి శుభాకాంక్షలు అని లక్ష్మణ్ విషెస్ తెలిపారు.

## రోహిత్, కోహ్లీలతో నా రిలేషన్ మారలేదు

### వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తనకున్న రిలేషన్ గురించి వన్డే కెప్టెన్‌గా ఎంపికైన శుభ్‌మన్ గిల్ స్పందించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో తన రిలేషన్ గతంలోలాగే ఉందని, తనకు ఏ అవసరం వచ్చినా ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లను సంప్రదించడానికి వెనుకాడనని గిల్ తెలిపాడు. సోషల్ మీడియాలో ఇటీవల వస్తున్న కథనాలపై ఈ విధంగా స్పందించాడు. భారత వన్డే జట్టుకు కెప్టెన్‌గా ఎంతో విజయవంతమైన రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ భర్తీ చేశాడు. అప్పటి నుంచి ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు రోహిత్, కోహ్లీల భవిష్యత్తుపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆదివారం పెర్త్ వేదికగా ప్రారంభం కానున్న ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ భారత వన్డే కెప్టెన్‌గా గిల్ తొలి సిరీస్.స్వాన్ నది ఒడ్డున మ్యాచ్‌కు ముందు మీడియా సమావేశానికి హాజరుకావడం చాలా అసాధారణం. "బయట ఒక విషయం నడుస్తోంది, కానీ రోహిత్‌తో నాకున్న రిలేషన్‌లో ఏమీ మారలేదు. నేను ఏదైనా అడగాలనుకుంటే, సలహా కోరాలని భావిస్తే కచ్చితంగా రోహిత్ ను సంప్రదిస్తాను. పిచ్ స్వభావం గురించి సలహా కావాలన్నా, మ్యాచ్ గురించి అయినా రోహిత్ సహాయం చేస్తాడు" అని సిరీస్ ప్రారంభానికి ముందు గిల్ అన్నాడు. "నాకు విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో మంచి అనుబంధం ఉంది. నేను వెళ్లి ఈ పరిస్థితుల్లో కెప్టెన్ అయితే మీరేం



చేస్తారు, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని నిర్మొహమాటంగా అడుగుతాను. సలహాలు ఇవ్వడానికి వారిద్దరూ ఎప్పుడూ వెనుకాడరు. 25 ఏళ్ల కెప్టెన్‌ను. నామీద పెద్ద బాధ్యత ఉంది. ఇద్దరు మాజీ కెప్టెన్ల నుండి చాలా మద్దతు అవసరం. టీమ్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, ఏ రకంగా నిర్ణయాలు తీసుకుని జట్టును ముందుకు తీసుకెళ్లాలనే దానిపై విరాట్ భాయ్, రోహిత్ భాయ్‌లతో నేను చాలాసార్లు మాట్లాడాను. వారి అనుభవాలు మాకు సహాయపడతాయి' అని



గిల్ పేర్కొన్నాడు. "మహీ భాయ్ (ఎంఎస్ ధోని), విరాట్, రోహిత్ అందించిన వారసత్వం, ఎన్నో అనుభవాల నుంచి నేర్చుకున్న విషయాలు చాలా ఉన్నాయి. వారి అనుభవం, నైపుణ్యం చాలా గొప్పది. వారి ఆట చూస్తూ పెరిగాను. వారిని నేను ఆరాధించేవాడిని, అది నన్ను ప్రేరేపిస్తుంది. అలాంటి దిగ్గజాలు నా సారథ్యంలో ఆడటం గొప్ప గౌరవంగా భావిస్తాను. జట్టుకు ఏ విధంగా మెస్సేజ్ ఇవ్వాలి. ఆటగాళ్లలో ఎలా కమ్యూనికేషన్ జరపాలి అనే విషయంపై రోహిత్, కోహ్లీలను అడిగి తెలుసుకున్నాను. వారితో కలిసి ఆడినప్పుడు కొన్ని విషయాలు నేర్చుకున్నాను. ఆస్ట్రేలియాతో సిరీస్ లో వారు ప్రత్యేకంగా నిలుస్తారు. రోహిత్, కోహ్లీలు దాదాపు 20 సంవత్సరాలుగా భారత క్రికెట్‌కు సేవలందించారు. వారి అనుభవాన్ని రిపీట్ చేయలేం. కానీ వ్యక్తిగతంగా, తనపై ఎంత ఎక్కువ బాధ్యత ఉంటే, అంత బాగా ఆడతానని నమ్ముతాను. కెప్టెన్సీ అనే అదనపు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తాను.నేను ఒత్తిడిలో రాణిస్తాను, నా అత్యుత్తమ ఆట బయటకు వస్తుంది. బ్యాటింగ్ చేసినప్పుడు బ్యాటర్‌గా ఆలోచిస్తాను, ఆపై బెస్ట్ నిర్ణయం నిర్ణయాలు తీసుకుంటాను. ఒక బ్యాటర్‌గా, నేను కెప్టెన్‌లా ఆలోచించడానికి మాత్రం ప్రయత్నించను. అలా చేస్తే ఒత్తిడి పెరుగుతుంది. దాంతో స్వేచ్ఛగా ఆడలేం. మన అత్యుత్తమ ఆట ప్రదర్శించలేమని" ఆసీస్ తో వన్డే సిరీస్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ భారత వన్డే కెప్టెన్ గిల్ కీలక విషయాలు వెల్లడించాడు.





## టీమ్?ఇండియాకు చివరి ఛాన్స్

ఉమెన్స్ వన్డే వరల్డ్‌కప్‌లో ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది. ఇప్పటికే మూడు జట్లు సెమీస్ బెర్త్ ఖాయం చేసుకున్నాయి. ఇక మిగిలిన ఒక స్థానం కోసం ఐదు జట్ల మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఈ క్రమంలో వరుసగా మూడు పరాజయాలు ఎదుర్కొన్న టీమ్?ఇండియా మహిళల జట్టు తన సెమీస్ అవకాశాలను క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టుకుంది. టీమ్ఇండియా ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచ్‌ల్లో 2 గెలిచి, 4 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇక ముందున్న రెండు మ్యాచ్‌లు భారత్‌కు అత్యంత కీలకం. అక్టోబర్ 23న న్యూజిలాండ్‌తో, అక్టోబర్ 26న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. సెమీఫైనల్ ఆశలను నిలబెట్టుకోవాలంటే ఈ రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిందే! ఒక మ్యాచ్ గెలిచి, మరోదాంట్లో ఓడినా టీమ్ఇండియాకు ఇంకా అవకాశం ఉంది! కానీ అది పూర్తిగా రేసులో ఉన్న ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడి ఉంటుంది. ఆ జట్ల కంటే మెరుగైన నెట్ రన్‌రేట్ సాధిస్తేనే భారత్ సెమీస్ బరిలో నిలుస్తుంది. అయితే, రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమి చవిచూస్తే సెమీస్ కల దాదాపు చెదిరినట్టే!ఇక టీమ్ఇండియాకు ఒక్క సానుకూల అంశం ఏంటంటే రన్‌రేట్ పాజిటివ్‌గా ఉండటం. న్యూజిలాండ్ ఇప్పటివరకు ఒకే మ్యాచ్‌లో విజయం సాధించినా, మరో రెండు మ్యాచ్‌ల ఫలితాలు తేలకపోవడంతో వారి ఖాతాలో నాలుగు పాయింట్లు చేరాయి. అయితే కివీస్ తమ తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో గెలిస్తే మాత్రం భారత్‌ను వెనక్కి నెట్టి సెమీస్ రేసులో ముందంజలోకి వచ్చేయొచ్చు! సోమవారం బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక విజయం సాధించింది. ఈ విజయం త శ్రీలంక ఖాతాలో 4 పాయింట్లు చేరాయి. చివరి మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిస్తే, శ్రీలంక కూడా సెమీస్ రేసులోకి చేరే అవకాశం ఉంది. పాయింట్ల పట్టికలో చివరి స్థానాల్లో ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్ జట్లు సెమీస్ రేస్ నుంచి దాదాపు వెలుపలే ఉన్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా మాత్రం నాలుగేసి మ్యాచ్‌ల్లో విజయం సాధించి సెమీస్‌కు సులభంగా అడుగుపెట్టేశాయి. టీమ్ఇండియా మహిళా క్రికెట్ జట్టు వరుస మ్యాచ్‌ల్లో ఓటమి గ్యాప్‌లో ఉంది. కానీ, ఆ తప్పుల నుంచి సరైన పాఠం నేర్చుకోవడం లేదు. చివరివరకు పోరాటంలో తడబడుతూ, చేతిలో ఉన్న విజయాలను ప్రత్యర్థులకు ఇచ్చేస్తోంది. గత మూడు మ్యాచ్‌ల్లో కూడా ఇదే దృశ్యం. వన్డే ప్రపంచకప్ కీలక దశ చేరుకోవడం దగ్గరగా ఉన్న సమయంలో, హర్మన్‌ప్రీత్ సేన తక్షణమే వ్యూహాలను మార్చాలి. చివరి వార్షికం వరకు గట్టిగా పోరాటం చేస్తేనే జట్టు విజయాల మార్గంలో అడుగులు వేస్తుంది.

## కుల్‌దీప్‌ను ఆడించకపోవడం నిరుత్సాహకరం

### మాజీ క్రికెటర్ మహ్మద్? కైఫ్

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా పెర్త్? వేదికగా జరిగిన మొదటి వన్డే మ్యాచ్?లో కుల్?దీప్? యాదవ్?ను ఆడించి ఉండాల్సిందని మాజీ క్రికెటర్ మహ్మద్? కైఫ్ అభిప్రాయపడ్డారు. అయితే, ఈ మ్యాచ్?లో టీమ్?ఇండియా ఏడు వికేట్ల తేడాతో ఓడిపోయింది. అసలు భారత్? తుది జట్టులో కుల్?దీప్?కు స్థానం కల్పించకపోవడంపై టీమ్?ఇండియా కెప్టెన్ శుభ్?మన్? గిల్?ను తన యూట్యూబ్? ఛానల్? వేదికగా ప్రశ్నించారు. "ఇది బౌలర్లతో పాటు గిల్?కు కూడా పరీక్ష. మొదటి వన్డే మ్యాచ్? తుది జట్టులో కుల్?దీప్? యాదవ్?కు స్థానం కల్పించలేదు. మీరు అన్ని విభాగాల్లో కవర్ చేశారు. కానీ వికెట్ టేకింగ్ బౌలర్?ను మాత్రం జట్టులోకి తీసుకోలేదు. కుల్‌దీప్‌ను ఆడించకపోవడం నిరుత్సాహకరం. ఆస్ట్రేలియా బౌలర్ మాథ్యూ కునెమన్ రెండు వికెట్లు తీశాడు. మీరు క్వాంటికీ కోసం క్వాలిటీ విషయంలో రాజీ పడ్డారు. ప్రస్తుతం జట్టులో





చాలా మంది పార్ట్‌టైమ్ బౌలర్లు ఉన్నారు. నితీశ్ కుమార్ రెడ్డి పూర్తి స్థాయి బౌలర్ కాదు. అలాంటి పిచ్‌పై వాషింగ్టన్ సుందర్ కూడా పూర్తి స్థాయి బౌలర్‌గా చెప్పలేం. హర్షిత్ రాణా తన బౌలింగ్‌తో నిరాశ పరిచాడు. బౌలర్లు మ్యాచ్‌ను గెలిపించే బాధ్యత తీసుకోవాలి. స్కోరు తక్కువే అయినా గెలవాలనే ఆత్మవిశ్వాసం ఉండాలి. కేవలం బుమ్రా, షమీ ఉన్నప్పుడే గెలుస్తారా?' అని కైఫ్ ప్రశ్నించారు. మొదటి వన్డేలో తొలుత బ్యాటింగ్? చేసిన టీమ్ఇండియా ? నిర్ణీత 26 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు మాత్రమే చేయగలిగింది. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 131 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టను టీమ్ఇండియా నిలువరించలేకపోయింది. దీంతో రెండో వన్డే తుది జట్టులో పలు మార్పు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొదటి మ్యాచ్‌లో అవకాశం దక్కని కుల్‌దీప్ యాదవ్‌ను రెండో వన్డేలో కచ్చితంగా ఆడించే ఛాన్స్ ఉంది. అతడు ఎవరి స్థానంలో తుదిజట్టులోకి వస్తాడనే ఆసక్తి నెలకొంది. వాషింగ్టన్ సుందర్‌పై వేటు వేసే అవకాశముంది. నితీశ్ కుమార్ రెడ్డిని తప్పించి కుల్‌దీప్‌ను జట్టులోకి తీసుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. మొదటి వన్డేలో ఇటు బాల్‌తోనూ, అటు బ్యాట్‌తోనూ చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయని హర్షిత్ రాణా స్థానం ప్రమాదంలో పడే అవకాశం ఉంది. రెండో మ్యాచ్ కోసం అతడి స్థానంలో ప్రసిద్ధ్‌కృష్ణను ఆడించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ టీమ్ఇండియా వన్డే స్క్వాడ్‌లో ఉన్నా వారికి తుది జట్టులో అవకాశం దక్కే పరిస్థితి కనిపించడం లేదు. ఎవరైనా గాయపడితే వీరు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే ఛాన్స్ ఉంది. అలాగే మొదటి జట్టులో పేలవ ప్రదర్శన ఇచ్చిన రోహిత్, కోహ్లీ రెండో వన్డేలోనూ కొనసాగనున్నారు. తాజాగా ముగిసిన ఆసియా కప్ 2025లో కుల్‌దీప్ యాదవ్ అద్భుతంగా రాణించాడు. ఆ టోర్నీలో 17 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో కూడా 12 వికెట్లతో అత్యధిక వికెట్ల తీశాడు. అలాగే కుల్‌దీప్ యాదవ్‌కు వన్డేల్లో ఆస్ట్రేలియా మీద మంచి రికార్డు ఉంది. అతడు ఇప్పటి వరకు 23 మ్యాచుల్లో 31 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి

- రైతుల కోసం కిసాన్ యాప్ ప్రారంభం

ముందుగానే బుకింగ్ సౌకర్యం

పత్తి క్వింటాలుకు ?8,110 కనీస మద్దతు ధర అందిస్తున్న ప్రభుత్వం

పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో మంత్రి శ్రీహరి



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 22.



నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం లింగంపల్లి గ్రామం స్టేజి దగ్గర భాగ్యలక్ష్మి కాటన్ మిల్‌లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం దృష్ట్యా పత్తి కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించామని తెలిపారు. పత్తి క్వింటాలుకు రూ 8,110 కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) అందించబడుతుందని పేర్కొన్నారు. రైతులు బారులు తీరకుండా సౌకర్యంగా పత్తి అమ్ముకునేందుకు 'కిసాన్ యాప్' ను ప్రారంభించామని చెప్పారు. ఈ యాప్ ద్వారా రైతులు కొనుగోలు కేంద్రానికి వెళ్లే సమయాన్ని ముందుగానే బుక్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులకు యాప్ వాడకంపై పూర్తి అవగాహన కల్పించాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. పత్తి ఉత్పత్తిలో నారాయణపేట జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉందని పేర్కొంటూ, జిల్లా రైతుల కృషిని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్మిత పట్నాయక్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మార్కెట్ డైరెక్టర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రికులను సన్మానించిన ఎమ్మెల్యే.



అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22.

నారాయణపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పవిత్ర ఉమ్రా(మక్కా) యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారిని బుధవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మక్కా యాత్ర సఫలం కావాలని,నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం,మరియు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రార్థించాలని యత్రికులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమోద్ ఖురేషి, యూత్ అధ్యక్షులు యూసుఫ్ తాజ్, పోర్ల మైనొద్దీన్, మున్వర్, అహ్మద్ లాటి,కుత్బుద్దీన్,షా నావజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నేత మూడు శోభన్ కు మాతృ వియోగం

నివాళులర్పించిన సిపిఎం నేత, పి, సోమయ్య..



కారేపల్లి:

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ కు మాతృ వియోగం కలిగింది. శోభన్ స్వగ్రామం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో తల్లి మూడ్ జమ్లి(65) నివసిస్తుంది. మంగళవారం రాత్రి గుండెపోటు రావడంతో ఆమె మృతి చెందారు. జమ్లి కి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు మూడ్ శోభన్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సీపీఎం హెూల్ టైమర్ గా హైదరాబాదులో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు మూడ్ మోహన్ దేవదాయ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా చిన్న కుమారుడు రవి గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారు. జమ్లి మృతి విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) రాష్ట్ర, జిల్లా నేతలు బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. శోభన్ రాష్ట్ర నేతగా ఎదగటంలో తల్లి జమ్లి తోడ్పాటు ఎంతో ఉంది. జమ్లి మృతదేహాన్ని కి నివాళ్లు అర్పించిన వారి లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, టి సాగర్, వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కొండబోయిన నాగేశ్వరరావు, సుంకర్ సుధాకర్ మెరుగు రమణ, పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర నాయకులు బానోత్ బన్సీలాల్, సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, లిక్కి బాలరాజు. కొక్కెరపాటి పుల్లయ్య, రేపాకుల శ్రీనివాస్, పిట్టల రవి, ఎస్ ఏ నబి, వైరామాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

## 26న మెగా జాబ్ మేళ ను సద్వినియోగం చేసుకోండి

ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 22:



జిల్లాలోని బెల్లంపల్లి ఏఎంసీ మైదానంలో అక్టోబర్ 26న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి యాజమాన్యం, నోబల్ ఎంపవర్మెంట్ వారిచే సంయుక్తంగా నిర్వహించు మెగా జాబ్ మేళా - 2025ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ జాబ్ మేళాకు బెల్లంపల్లి, మందమర్రి పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 7 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరవుతుండగా, ఈ మెగా జాబ్ మేళా కు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ జాబ్ మేళాలో సుమారు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటుండగా, సుమారు 7 వేల మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు చేయడం జరుగుతున్నాయన్నారు. ఈ జాబ్ మేళాలో ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, ఐటి, నాన్ ఐటీ, డిజిటల్ మార్కెటింగ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థల్లో నియామకాలు చేపట్టి, సాధ్యమైనంతవరకు అదే రోజు నియమాకాలకు పత్రాలు పొందే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం కాకుండా యువత ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని, సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ ఆదేశాలతో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సహకారంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాల కోసం సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లకుండా వారి సొంత ప్రాంతంలోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ వేదికతో స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్ గోగర్ల శోభన్ బాబు లు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:



జిల్లాలోని సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య కాలనీలో బుధవారం ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోళ్లవాగు వద్ద పాట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా, జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన చింతల మోజెస్ అనే వ్యక్తి పిడిఎస్ బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈమేరకు అతనిపై కేసు నమోదు చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## లారా మైనింగ్ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలి

- తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు

పెరుమాండ్ల కిషోర్ కుమార్ డిమాండ్

- 15వ తారీకు న జరిగిన పేలుడు పై పూర్తి విచారణ జరపాలి,

బాధితుడి వివరాలు వెల్లడించాలి

- లారా"మైన్స్ సంస్థపై వెంటనే కేసు నమోదు చేయాలి

సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 22,

అక్షరకలం :



ఇస్నాపూర్ మున్సిపల్ పరిధి లక్డారం వార్డులోని "లారా"మైన్స్ కు సంబంధించిన క్వారీలో ఈ నెల 15న మధ్యాహ్నం సమయంలో జరిపిన భారీ పేలుడు పై పూర్తి విచారణ జరిపి పేలుడు లో గాయపడ్డ బాధితుడికి నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పెరుమాండ్ల కిషోర్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, డీఆర్ఓ లకు వినతి పత్రం సమర్పించిన సందర్భంగా పెరుమాండ్ల కిషోర్ కుమార్ మాట్లాడుతూ లక్డారం పరిధిలోని కొన్ని క్రషర్ల యాజమాన్యాలు కనీస నిబంధనలు పాటించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్డారం గ్రామస్తుల ప్రాణాలతో చెలగాటమాడుతూ నిబంధనలను పాటించని మైనింగ్ యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 15న "లారా"మైనింగ్ సంస్థకు సంబంధించిన క్వారీలో భారీ పేలుడు జరపగా అందులో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా నిర్లక్ష్యంగా బొలేరో వాహనంలో గుట్టుచప్పుడు కాకుండా తరలించడాన్ని బట్టి చూస్తే "లారా"మైనింగ్ సంస్థ యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి అర్థమౌతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి వివరాలు మీడియాకు తెలియడం వల్లా ప్రమాద విషయం వెలుగులోకి వచ్చిందని ఆయన అన్నారు. మరి వెలుగులోకి రాని ఘటనలు మరెన్నో.? అని కిషోర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఆరోజు జరిపిన భారీ పేలుడు వల్లా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం లో గల రుద్రారం గ్రామం కంపించిందని ఆ గ్రామం నుండి కొందరు యువకులు వీడియోలు తీయడం చూస్తే పేలుడు తీవ్రత ఇట్టే అర్థమౌతుందని అన్నారు. మైనింగ్, కాలుష్య నియంత్రణ శాఖలోని కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్లా కొందరు మైనింగ్ వ్యాపారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. "లారా"మైనింగ్ సంస్థలో ఈ నెల 15 న భారీ పేలుడు జరపగా ఓ వ్యక్తి తీవ్ర గాయాలు కాగా ఈ విషయం స్థానికులకు, పోలీసులకు తెలియకుండా "లారా"మైనింగ్ యాజమాన్యం కుయుక్తులు పన్నిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 15న "లారా" మైనింగ్ సంస్థలో జరిపిన పేలుడు, బాధితుడిని నిర్లక్ష్యంగా తరలించడం, ప్రమాదాన్ని వెలుగులోకి రాకుండా ప్రయత్నించిన "లారా" యాజమాన్యంపై పూర్తి విచారణ జరిపి "లారా" మైనింగ్ సంస్థ పై వెంటనే పోలీస్ కేసు నమోదు చేసి గాయపడ్డ బాధితుడికి కార్మిక చట్టాల ప్రకారం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## షీ టీమ్ తో మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:

మహిళలు, పిల్లలకు భద్రత, భరోసా కల్పించడం కోసమే షీ టీం పనిచేస్తుందని జిల్లా షీ టీం సభ్యులు తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా షీ టీం ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, ముందుగా జిల్లాలో ఉన్న షీ టీమ్, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, టి సేవ్ అప్లికేషన్ తదితర అంశాల గురించి, ఫోకో యాక్ట్, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళల పిల్లల



రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు, లాభాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా డ్రగ్స్ సేవించిన, మహిళలను వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలకు, లోన్ యాప్ లకు గురవుతున్నారని, వాటి జోలికి పోకుండా ఉండాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్ 100కి ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు శ్రవణ్, దివ్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దొనబండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సురేష్ ను విధుల నుండి తొలగించాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:



జిల్లాలోని దొనబండ ఎస్సీ హాస్టల్ వార్డెన్ సురేష్ ను శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడిఎస్యూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి దుర్గాప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, గత విద్య సంవత్సరం హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు ఇవ్వకుండా, తన సొంతానికే వాడుకున్నాడని ఆరోపించారు. అదేవిధంగా హాస్టల్లో మెనూ పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ, సమయపాలన పాటించడం లేదన్నారు. దొనబండ హాస్టల్ వార్డెన్ గా ఉంటూ ఏఎస్డబ్ల్యూఓ గా పనిచేస్తున్న సమయంలో తోటి హాస్టల్ వార్డెన్ లతో అసభ్య పదజాలంతో దూషించాడని, ఏఎస్డబ్ల్యూఓ సురేష్ వేధింపుల వల్ల జిల్లాలోని లక్షెట్టిపేట హాస్టల్ వార్డెన్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడనే ఆరోపణలు ఉన్నాయని హాస్టల్ అసోసియేషన్ సంఘం నుండి కలెక్టర్ ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇన్ని సమస్యలకు కారణమైనటువంటి దొనబండ హాస్టల్ వార్డెన్ సురేష్ ని శాశ్వతంగా విధుల నుంచి తొలగించి, విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటివరకు దొనబండ ఎస్సీ హాస్టల్లో పేరెంట్స్ సమావేశం పెట్టలేదని, దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. వార్డెన్ సురేష్ టెండర్ నుండి సరుకులు తీసుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, సొంత కిరాణం నుండి సరుకులు తెచ్చుకుంటున్నాడని ఆరోపించారు. ఏఎస్డబ్ల్యూఓ గా పనిచేస్తున్నప్పుడు సురేష్ విధులకు ఆటంకం కలిగిస్తూ, తోటి హాస్టల్ వార్డెన్లను అసభ్య పదజాలంతో మాట్లాడేవాడని, నూతన వేధింపులు తాళలేక ఒక వార్డెన్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ హాస్టల్ వార్డెన్ సురేష్ ను వెంటనే సరెండర్ చేసి, దొనబండ ఎస్సీ హాస్టల్ కి మరొక వార్డెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే కార్తీక్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలు.

వలిగొండ అక్టోబర్ 22

అక్షరకలం:



మండల పరిధిలోని లింగరాజుపల్లి,ప్రొద్దటూరు,( గామలలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాలను గ్రామ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనమే త్తగా డబ్బు చప్పులతో శివ సత్తుల నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయి చుట్టు ప్రదక్షణలు చేశారు.అనంతరం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల గౌడ సంఘం నాయకులు,యువకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి వివేక్

అక్షర కలం, చెన్నూరు, అక్టోబర్ 22:


జిల్లాలోని కోటపల్లి మండలం రొయ్యలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత దగాం శ్రీశైలం సోమవారం గోదావరి నది స్నానానికి వెళ్లి, గల్లంతు కాగా, శ్రీశైలం మృతదేహం మంగళవారం ప్రాణహిత నదిలో లభ్యమయ్యింది. చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీశైలం మృతదేహాన్ని బుధవారం రాష్ట్ర కార్మిక, గనుల, ఉపాధి కల్పన శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే



డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరిశీలించి, శ్రీశైలం భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళు లు అర్పించారు. అనంతరం శ్రీశైలం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గోదావరి నదిలో స్నానం చేయడానికి వెళ్లి, గల్లంతై కాంగ్రెస్ నేత శ్రీశైలం మరణించడం బాధాకరమని, ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. శ్రీశైలం మరణం కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటు అని, శ్రీశైలం కుటుంబానికి అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజలు నదుల్లో స్నానం చేయడానికి వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సమూహంగా మాత్రమే నదీ స్నానానికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక







## తెలుగులో అదరగొట్టిన విక్రమ్ తనయుడు..


తమిళంలో ఘన విజయాన్ని సాధించిన బైసన్ సినిమా తెలుగులో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. అప్లాజ్ ఎంటర్టైన్మెంట్స్, నీలం స్టూడియోస్ బ్యానర్‌లో పా. రంజిత్ సమర్పణలో, సమీర్ నాయర్, దీపక్ సెగల్, పా. రంజిత్, అదితి ఆనంద్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని మారి సెల్వరాజ్ తెరకెక్కించారు. హీరోగా ధృవ్ విక్రమ్ , హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించిన ఈ చిత్రానికి సంగీతం నివాస్ కె. ప్రసన్న అందించారు. తెలుగు వెర్షన్ జగదంబే ఫిల్మ్స్ బ్యానర్ ద్వారా అక్టోబర్ 24న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం తెలుగులో విడుదలై మంచి విజయం సాధించింది. తెలుగులో విడుదల అవుతున్న క్రమంలో హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో ధృవ్ విక్రమ్ మాట్లాడుతూ, "తెలుగులో బైసన్ ప్రమోషన్ కోసం హైదరాబాదుకు రావడం నాకు చాలా ప్రత్యేకం. ఈ సినిమాలో నేను మూడు సంవత్సరాలు కష్టపడ్డాను, కబడ్డీ నేర్చుకున్నాను. నంబర్ల గురించి కాదు, ప్రేక్షకుల ప్రేమ గురించి మాత్రమే ఆలోచిస్తున్నాను. మా నాన్న విక్రమ్ గారు ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా స్టార్ అయ్యారు. నేను కూడా ఆయనలాగే కష్టపడి, తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని పొందాలని కోరుకుంటున్నాను. అక్టోబర్ 24న మా సినిమాను తప్పకుండా చూడండి," అని అన్నారు. హాయ్ నాన్న డైరక్టర్ శౌర్య నాకు ఫ్రెండ్%ొ% తనే తెలుగులో నాకు రాసిచ్చారు అని కామెంట్ చేశాడు.. ఈ సినిమా చేసేటప్పుడు పలుమార్లు గాయపడ్డా. ఎడమ చెయ్యి కూడా విరిగింది%ొ% మూడు పళ్లు దెబ్బతిన్నాయి. పలు గాయాలయ్యాయి అని చెప్పుకొచ్చారు ధ్రువ్.

## ప్రపంచానికి తన కూతురిని పరిచయం చేసిన దీపికా పదుకొణే..

బాలీవుడ్ స్టార్ కపుల్ దీపికా పదుకొనె రణ్‌వీర్ సింగ్ దంపతులు గత ఏడాది సెప్టెంబర్‌లో అమ్మానాన్నలుగా ప్రమోషన్ పొందిన సంగతి తెలిసిందే. వీరి పాపకు "దువా" అని పేరుపెట్టుకున్నారు. అయితే ఇతర సెలబ్రిటీలలాగే వీరు కూడా తమ బిడ్డ ప్రైవసీకి ప్రాధాన్యం ఇస్తూ " నో ఫోటో పాలసీ "ని అనుసరిస్తూ వచ్చారు. అంటే తమ కూతురి ముఖాన్ని మీడియా లేదా సోషల్ మీడియాలో బహిర్గతం చేయలేదు. ఓ సారి దీపికా తన పాప దువాతో కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా, పాపరాజీలు వీడియో తీసేందుకు ప్రయత్నించగా, దీపిక వెంటనే గమనించి రికార్డింగ్ ఆపేయమని గట్టిగా చెప్పింది. పాప ముఖం కెమెరాలో పడకూడదనే ఉద్దేశంతో ఆమె అక్కడే వీడియో తీసిన వ్యక్తిపై అసహనం వ్యక్తం చేసింది.







## 'కిక్' కాంబో రిపీట్?

రవితేజ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది 'కిక్' చిత్రం. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా చక్కటి వినోదంతో పాటు కమర్షియల్ హంగులతో మెప్పించింది. అయితే 'కిక్-2' మాత్రం నిరాశపరచింది. తాజా సమాచారం ప్రకారం రవితేజతో సురేందర్ రెడ్డి మరో సినిమా చేసే ప్రయత్నాల్లో ఉన్నారని తెలిసింది. ప్రస్తుతం కథా చర్చలు జరుగుతున్నాయని, ఈ సినిమా విషయంలో రవితేజ కూడా సుముఖంగా ఉన్నారని ఫిల్మ్‌నగర్ టాక్. 'ఏజెంట్' తర్వాత దర్శకుడు సురేందర్ రెడ్డి గ్యాప్ తీసుకున్నారు. కొందరు అగ్ర హీరోలకు కథలు వినిపించారు. పవన్‌కల్యాణ్‌తో సినిమా దాదాపుగా ఓకే అయినట్లు తెలిసింది. అయితే పవన్‌కల్యాణ్‌తో సినిమా ఆలస్యమయ్యే అవకాశం ఉంటే ఈలోగా రవితేజ చిత్రాన్ని పట్టాలెక్కిస్తారని సమాచారం. ఏదిఏమైనా 'కిక్' కాంబినేషన్ రిపీట్ కావడం పట్ల రవితేజ అభిమానులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పద్మవ్యూహాన్ని ఛేదించిన పార్థుడు



అగ్ర హీరో ప్రభాస్ నటిస్తున్న పాన్ ఇండియా వార్ డ్రామా 'ఫౌజీ'. స్వాతంత్రోద్యమ నాటి ఈ కథలో ఆయన సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నది. దీపావళి సందర్భంగా ఈ చిత్రం తాలూకు కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. రైఫిల్స్ క్లస్టర్ నడుమ ప్రభాస్ నిలబడి ఉన్నట్లుగా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. యుద్ధరంగంలో ఒక్కడుగా నిలిచిన వీర సైనికుడిని స్ఫురింపజేసేలా ఈ పోస్టర్‌ను తీర్చిదిద్దారు. 'అతను పద్మవ్యూహాన్ని జయించిన పార్థుడు' అనే క్యాప్షన్ ప్రభాస్ క్యారెక్టర్ తాలూకు పవర్‌ను సూచించేలా ఉంది. ఈ నెల 23న ప్రభాస్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికరమైన అప్‌డేట్‌ను వెల్లడిస్తామని చిత్రబృందం పేర్కొంది. అనుపమ్‌ఖేర్, మిథున్‌చక్రవర్తి, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సుదీప్ ఛటర్జీ, సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, ప్రొడక్షన్ డిజైనర్: అనిల్ విలాస్ జాదవ్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.



## వెంకీ జోడీగా శ్రీనిధి

'కేజీఎఫ్' ఫ్రాంచైజీతో యువతరాన్ని ఆకట్టుకుంది కన్నడ సుందరి శ్రీనిధి శెట్టి. 'హిట్-3' 'తెలుసుకదా' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది. తాజాగా ఈ భామ తెలుగులో బంపరాఫర్‌ను దక్కించుకుంది. వివరాల్లోకి వెళితే..వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు) నిర్మించనున్నారు. వెంకీ-త్రివిక్రమ్‌లది సూపర్‌హిట్ కాంబో. వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావు, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటల రచయితగా పనిచేశారు. దీంతో వీరిద్దరి తాజా సినిమాపై ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అవుతున్నది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి నాయికగా నటించనుందని గతంలోనే వార్తలొచ్చాయి. తాజాగా వాటిని చిత్రబృందం ధృవీకరించింది. మంగళవారం శ్రీనిధి పుట్టినరోజుని పురస్కరించుకొని మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దీంతో ఆమె వెంకటేష్ సరసన కథానాయికగా నటిస్తున్నట్లు అధికారికంగా ఖరారైంది. త్రివిక్రమ్ చిత్రాల్లో కథానాయికల పాత్రలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. చక్కటి హాస్యంతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో చిత్రాల్ని తీర్చిదిద్దుతారనే పేరుంది. ఈ నేపథ్యంలో శ్రీనిధి శెట్టి కెరీర్‌లో ఈ సినిమా చాలా ప్రత్యేకమని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి.

# క్రీడల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థికి ఘన సన్మానం .

**– నోబుల్ టాలెంట్ హై స్కూల్ కరస్పండెంట్ అనిల్ కుమార్.**




**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 22,**

అండర్/14 కబడ్డీ నేషనల్ టీం కు సెలెక్ట్ కావడం జరిగింది. నోబుల్ టాలెంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థికీ జి..వికాస్ తండ్రి చెన్నయ్య ,కరెస్పాండెంట్ అనిల్ కుమార్ ,మెడమ్ నవనీత స్కూల్ స్టాప్ అందరూ కలిసి శాలువాలతో గుణంగా సన్మానం చేశారు. పి ఈ టి అనిల్ కుమార్ రెడ్డి కబడ్డీ స్కిల్స్ గురించి వివరించడం జరిగింది . భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోటకొండలో శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి





**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 22.**

నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి చేత శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవం చేశారు , ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన రైస్ మిల్లు స్థాపించడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అలాగే రైస్ మిల్ యజమానులు అందరూ ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు , కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కోటకొండ మాజీ సర్పంచ్ ,జయలక్ష్మి, కోటకొండ మాజీ ప్రజాప్రతినిధులు బి.రాము %దీ=వా% మండల అధ్యక్షులు వేపూర్ రాములు, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హన్మేష్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ గౌడ్ ఎడ్ల రాజు ప్రభంజన్ రావు,లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మనోజ్, మాజీ కౌన్సిలర్ మహేష్,చుట్టుపక్కల రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారికి కొచ్చిన ప్రజలకు అక్కడే భోజనం వసతులు కల్పించారు.

# శిక్షణ అందించేందుకు సంస్థల నుండి ప్రతిపాదనల స్వీకరణ

## జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:**

జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ (ముస్లిం, బౌద్ధ, పార్సి, సిక్కు, జైన) యువకులకు తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం కొరకు ప్రభుత్వ, ప్రసిద్ధ ప్రైవేట్ సంస్థల నుండి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అల్ప సంఖ్యాక సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రొఫెషనల్, ఐటి రంగాలలో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధమైన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ద్వారా ఉచిత శిక్షణ అందించబడుతుందని, ఇందు కొరకు ఆయా సంస్థల నుండి ప్రతిపాదనలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనల ద్వారా విద్యావంతులైన నిరుద్యోగ మైనారిటీ యువతకు ప్రస్తుత ఉద్యోగ మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎంపికైన సంస్థలు శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవలసి ఉంటుందని తెలిపారు. సంస్థ రిజిస్ట్రేషన్, ఇన్ కార్పొరేషన్ సర్టిఫికెట్ వివరాలు, చిరునామా, సంప్రదింపు నెంబర్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుబంధ సర్టిఫికెట్ (తప్పనిసరి), గత 3 ఆర్థిక సంవత్సరాల ఆదాయ పన్ను రిటర్న్లు, ఆడిట్ నివేదికలు, గత 3 సంవత్సరాలలో అందించిన నైపుణ్య శిక్షణ ప్రదర్శన, కోర్సు పూర్తి చేసిన సర్టిఫికెట్లు, సంబంధిత ప్రభుత్వ రాష్ట్ర, కేంద్ర సంస్థల ద్వారా జారీ చేయబడిన వర్క్ ఆర్డర్లు, తృతీయ పక్ష అంచనా నివేదిక సంస్థ అందించిన శిక్షణ నాణ్యత పై ధ్రువీకరణ, సంస్థ అందించిన శిక్షణల విజయ గాథలు ఫోటోలు, గత సంవత్సరంలో ఉపాధి కల్పించిన రికార్డులు, బ్యాంకు స్టేట్మెంట్లు తప్పనిసరి, జిల్లాలో ఉన్న శిక్షణ కేంద్రాల వివరాలు, పనిచేస్తున్న సిబ్బంది అర్హతల జాబితా వివరాలతో శిక్షణ సంస్థలు తమ ప్రతిపాదనలను జిల్లాలోని



నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని మొదటి అంతస్తులో గల ఎఫ్ – 5 లోని జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ కార్యాలయంలో నవంబర్ 6వ తేదీలోగా సమర్పించాలని తెలిపారు.

# విద్యార్థులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## తక్షణమే పెండింగ్ స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ లు విడుదల చేయాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

## 30న విద్యారంగ సంస్థల బంద్ కు పిలుపు

**అక్షరకలం నల్గొండ**

రాష్ట్రంలోని విద్యార్థులను అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ఆరోపించారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డ కొమురయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా




కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులను మోసం చేస్తున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి రాష్ట్ర వ్యాప్తంగా రూ. 8 వేల కోట్ల పై చిలుకు స్కాలర్షిప్ లు, రీయింబర్స్ మెంట్ లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే అక్కడ యజమాన్యాలు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రభుత్వం ఇంకా విడుదల చేయలేదని చెబుతూ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పేడుతున్నారని ఆవేదన చెందారు. గత నెల రోజుల క్రితం రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బంద్ కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి నేటికీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 30న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చిందని ఈ బందులో వేలాదిమంది విద్యార్థులు పాల్గొన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్, కుర్ర సైదా నాయక్, కోరే రమేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, కర్రెం రవి, ప్రసన్న, మూడవత్ జగన్ నాయక్, జగదీష్, సైఫ్ నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:**

2024– 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2024– 25 సంవత్సరం ఖరీఫ్, రబీ లకు సంబంధించి జిల్లాలోని రైస్ మిల్లులకు కేటాయించిన సిఎంఆర్ డెలివరీ లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, రైస్ మిల్లర్ల నిర్వాహకుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసుకుని 2025– 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొరకు బ్యాంక్ గ్యారంటీలు, ఒప్పందాలు సమర్పించాలని తెలిపారు. లక్ష్యాలు పూర్తి చేయని డిఫాల్టర్ రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూతపడిన సాగర్ రవాణా శాఖ సరిహద్దు తనిఖీ కేంద్రం..

**అక్షర కలం నాగార్జునసాగర్ ప్రతినిధి..**

:నాగార్జునసాగర్ లోని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ కు చెందిన సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నుంచి మూసివేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఇక్కడ సరిహద్దు తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కీలక నిర్ణయంతో వర్షాకాలంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయని అధికారులు తెలిపారు. గతంలో చెక్పోస్టుల వద్ద జరిగే తనిఖీలు, పన్నుల వసూళ్ల వల్ల ప్రయాణికులు, రవాణాదారులు ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఈ సమస్యకు ముగింపు పలికి.. సరుకు రవాణా, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం కానున్నాయి. భవిష్యత్తులో ఈ–టెక్నాలజీ, సీసీటీవీ పర్యవేక్షణ ద్వారా వాహనాల తనిఖీలను మరింత పారదర్శకంగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో రాష్ట్రంలో దాదాపు చాలా వరకు తనిఖీ కేంద్రాలు మూసివేయగా బుధవారం రాత్రి నుంచి నాగార్జునసాగర్ తనిఖీ కేంద్రాన్ని మూసివేశారు. ఇకపై రాష్ట్రంలో రవాణా తనిఖీ కేంద్రాలు కనిపించవు. రోడ్డు మార్గం ద్వారా వెళ్లే వాహనాలకు సరుకు రవాణా సమయాన్ని తగ్గించడమే కాకుండా రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జీఎస్టీ అమలు తర్వాత తనిఖీ




కేంద్రాలతో అవసరం లేదని కేంద్రం ఇప్పటికే స్పష్టమైన సూచనలు ఇవ్వడంతో దీనికి అనుగుణంగా పలు రాష్ట్రాలు తమ చెక్‌పాయింట్లను ఎత్తివేయగా తాజాగా నాగార్జునసాగర్ కూడా ఈ జాబితాలో చేరింది. ఇకనుంచి రవాణా శాఖకు చెందిన అన్ని సేవలు ఆన్లైన్లో లభ్యం అవుతాయి.




# భారత స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి వేడుకలు



**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 22 అక్షర కలం ప్రతినిధి:–**

భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ జయంతి వేడుకలను మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిప్ హాల్, రాణి పిప్ హల్ దంపతుల ఆధ్వర్యంలో అష్ఫాఖుల్లా ఖాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి హైస్కూల్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం మాట్లాడుతూ..అష్ఫాఖుల్లా ఖాన్ 22 అక్టోబర్ 1900 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని షాజహాన్ పూర్ ముస్లిం కుటుంబంలో జన్మించి పిన్న వయసులోనే దేశభక్తి భావా జాలాన్ని పెంపొందించుకొని స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ నిరాకరణ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాడన్నారు. చిన్నతనం నుండి దేశ స్వతంత్రం కోసం వీరోచితంగా పోరాడి దేశ స్వాతంత్ర్యం కోసం వీర మరణం పొందారని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం రాజేష్ పిప్ హల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికంబాన్ని ఎక్కబోతున్న మొట్ట మొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నానంటూ ఉరితాడును ముద్దాడి మెడలో తానే వేసుకున్న అష్ఫాఖుల్లా ఖాన్ భరతమాత స్వేచ్ఛ కోసం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ కంటే నాలుగు సంవత్సరాల ముందే19 డిసెంబర్ 1927 ఫైజా బాద్ లో ఉరిశిక్ష పడిన తొలితరం సమరయోధుడని, విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుల మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**అక్షరకలం నల్గొండ**

వర్షం కారణంగా ధాన్యం తడవకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె నల్గొండ మండలం, ముశ్రం పల్లి, జికె అన్నారం గ్రామాలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొని వస్తే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ఒకవేళ తేమ, తాలు, తరుగు తదితర కారణాలవల్ల కొనుగోలు కేంద్రాలలో దాన్యం ఉండాల్సి వస్తే వర్షానికి తడవకుండా అవసరమైన టార్పాలిన్లు, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని చెప్పారు. ఎట్టి పరిస్థితులలో దాన్యం తడవకుండా చూసుకోవాలని, ఈ విషయంలో రైతులు సైతం ముందు



జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు ధాన్యం వద్దే ఉండి తడవకుండా చూసుకోవాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ కనగల్ మండలం, పర్వతగిరి గ్రామంలోని వెంకట సాయి రైస్ మిల్లును తనిఖీ చేసి ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయాలని, లోడింగ్ అన్లోడింగ్ లో జాప్యం చేయవద్దని వర్షం వస్తే ఇబ్బంది అవుతుందని అన్నారు .ఇక్కడ హమాలీల సంఖ్య తక్కువగా ఉన్నదని తెలుసుకొని తక్షణమే ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసి అన్లోడింగ్ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, కనగల్ తహసిల్దార్ పద్మ, తదితరులు ఉన్నారు.

# గురుకుల హాస్టల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత



నకిరేకల్ నియోజకవర్గం: (అక్టోబర్ 22) అక్షర కలం, ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని జనంపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల, మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం, బీసీ బాలిక వసతి గృహలను బుధవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత ఆకస్మికంగా తనిఖీ లు నిర్వహించారు. అక్కడ విద్యార్థులకి, కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వారికి మధ్యాహ్న భోజన సదుపాయం ను వంటలను పరిశీలించారు. వసతి గృహం నందు విద్యార్థులు ఉపయోగించే వాష్ రూమ్, టాయిలెట్స్, డార్మెట్ హాల్, క్లీనింగ్, అన్ని పరిశీలించి, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్సీ హాస్టల్ నందు కిచెన్, విద్యార్థులకి భోజన సదుపాయం, పడక గదులు, ప్రాంగణ పరిసరాలు ప్రాంతాలు పరిశీలించారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం నందు ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్టల్ అడ్మిషన్ వివరాలు, విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల, పరిసర ప్రాంతాలు, వంట గది, డార్మెట్ రూమ్ లు పరిశీలించి, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, నాగేష్, పాఠశాల సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:

జిల్లాలో నవంబర్ 1వ తేదీ నుండి పత్తి కొనుగోలు చేపట్టనున్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, మంచిర్యాల మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యం లతో కలిసి సిసిఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల నిర్వహకులతో పత్తి కొనుగోలు అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కనీస మద్దతు ధరతో లబ్ధి పొందాలని తెలిపారు. 2025- 26 సంవత్సరంలో కనీస మద్దతు ధర క్రింద సిసిఐ కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం




ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని, పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ 12 శాతం కంటే తక్కువగా ఉండాలని, నాణ్యతలేని, రంగు మారిన, వర్షానికి తడిసిన పత్తిని కొనుగోలు చేయడం జరగదని, రైతులు విక్రయించేందుకు విడి పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాతనే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు తమ ఆధార్ కార్డులో వేలిముద్ర, కంటి స్కాన్, మొబైల్ నెంబర్ అనుసంధానం నవీకరణ చేసుకోవాలని తెలిపారు. ఆధార్ నంబర్ కు అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫోటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫోటో దిగాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ డేటా ప్రకారం ధ్రువీకరణ చేయాలని, పత్తిలో తేమ శాతం, కనీస మద్దతు ధర, నిబంధనలు తెలిసేలా గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి పత్తి జిల్లాలోకి రాకుండా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా సిసిఐ కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాలలోకి అనుమతించకూడదని తెలిపారు. రెవెన్యూ అధికారి, మండల వ్యవసాయ అధికారి, పోలీస్ అధికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి కొనుగోలు ప్రక్రియపై పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధి అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షర కలం / నల్లగొండ

బుధవారం ఆమె దాన్యం సేకరణ పై పౌర సరఫరాలు, సంబంధిత శాఖల అధికారులతో తన ఛాంబర్ లో సమీక్షించారు. ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం ఉండడం వల్ల వర్షానికి తడిసిపోయే ప్రమాదం ఉందని, అందువల్ల వచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేసి, తేమను చూసి సరైన ప్రమాణాలతో ఉంటే తక్షణమే కొనుగోలు చేసి అప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని చెప్పారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పూర్తి నాణ్యతతో కూడుకున్న ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,తాలు,తరుగు , చెత్త,చెదారం లేకుండా, అలాగే సరైన తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తెచ్చినట్లయితే తక్షణమే కొనుగోలు చేసేందుకు అవకాశం ఉంటుందని, లేనట్లయితే వర్షం వల్ల ధాన్యం తడిసిపోతుందని, దానివల్ల రైతులకు ,నిర్వాహకులకు ఇబ్బందులు ఏర్పడతాయని



తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ ,నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ధాన్యం సేకరణ నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,ఆర్టీవో అధికారులు, తదితరులు ఉన్నారు.

# దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ

## ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక

## నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. ప్రపంచంలో రెండో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ %–% కొత్తగూడెం లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని,



ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

### ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి” మంత్రి తుమ్మల

యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. కోర్సులు వచ్చే ఏడాది నుంచే ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచే కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. “ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు” అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

### నిధులతో ప్రాజెక్ట్ ముందుకు

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం % సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు. వారి ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని” అధికారులను ఆదేశించారు.

300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్య%–%ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు. “ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది” అని మంత్రి అభిప్రాయపడ్డారు.

### తెలంగాణ విద్యా రంగంలో నూతన యుగానికి నాంది

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు. “భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది. మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షిం చేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## పట్టణాలలో ప్రధాన రోడ్ల గుంతలను పూడ్చి వేయాలి

## వైరాలో రోడ్డుపై సీవరేజి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

## 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 8వ జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో స్థానిక మున్సిపాలిటీలు బాధ్యతలు తీసుకొని రోడ్ల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో 10 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి రోడ్ల గుంతలను పూడ్చి వేయడం జరిగిందని తెలిపారు. రోడ్ల గుంతలు పూడ్చివేత నాణ్యతతో జరగాలని, సాంకేతిక విలువను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. కల్లూరు, వైరా, సతుపల్లి, మధిర, ఏదులాపురం మున్సిపాలిటీల పరిధిలో ప్రధాన రోడ్లపై ఉన్న గుంతలను గుర్తించి 15 రోజులలో వాటిని పూడ్చి వేయాలని కలెక్టర్ ఆదేశించారు. నేషనల్ హైవే 365బిబి ఖమ్మం నగరానికి బైపాస్ సెక్షన్ గా ఉంటుందని, ఖమ్మం బైపాస్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టాలని, అక్కడ రోడ్డు భద్రత ప్రమాణాల క్రింద రంబుల్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్, స్పీడ్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ గుర్తించి అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఖమ్మం –కోదాడ, వరంగల్ జంక్షన్ పరిధిలో ఉన్న స్ట్రెచ్ ను ఆర్ అండ్ బీ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. వైరా లో ఒక అపార్ట్ మెంట్ రోడ్డుపై సివరేజి వదలడం వల్ల చాలా ఇబ్బందులు ఎదురవు తున్నాయని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత యాజమాన్యాలకు నోటీస్ జారీ చేయాలని, 15 రోజులలో అక్కడ యాజమాన్యం సొంత డబ్బులతో ఇంకుడు గుంత నిర్మించి, రోడ్డుపై సీవరేజి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్, ఎన్.హెచ్, రెవెన్యూ, పోలీస్, ఆర్ అండ్ బీ అధికారులు సంయుక్తంగా అక్టోబర్ 24న బైపాస్ నుంచి కలెక్టరేట్ వరకు ఫీల్డ్ విజిట్ చేపట్టి తీసుకోవాల్సిన చర్యలపై అక్టోబర్ 29 నాటికి రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో పాఠశాలల వద్ద ఉన్న రోడ్లపై స్కూల్ జోన్, గో స్లో రేడియం స్టిక్కర్లతో కూడిన బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడి ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల గేట్ వద్ద వారి సిబ్బంది ఉంటూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. నగరంలో ఉన్న బస్ బే లను ఆడిట్ చేసి పాదచారులకు ఉపయోగకరంగా తయారు చేయాలని అన్నారు. నగరంలో వాణిజ్య వ్యాపార సంస్థలను తనిఖీ చేసి అక్కడ ట్రాఫిక్ నియంత్రణ బాధ్యతను వారికి అప్పగించాలని అన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన సంఘటనలు గుర్తించి వారికి చట్టం ప్రకారం జరిమానాలు విధించాలని, ట్రాఫిక్ నిబంధనలు, ఏఐ సాంకేతిక వినియోగం పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను బలోపేతం చేయడానికి అవసరమైన కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదాలు జరిగిన సమయంలో గోల్డెన్ అవర్ లో అవసరమైన చికిత్స వెంటనే అందించి మనుషుల ప్రాణాల సంరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నేషనల్ హైవే పై ఉన్న జంక్షన్ వద్ద హై మాస్ లైట్లు తప్పకుండా వెలగాలని, నగర ప్రాంతంలో ఎక్కడ డార్క్ స్పాట్ ఉండడానికి వీలు లేదని అన్నారు. రోడ్లపై ఎక్కడ భారీ వాహనాలు పార్కింగ్ చేయడానికి వీలు లేదని, దీనికి సంబంధించి లారీ డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ రవాణా అధికారినీ ఆదేశించారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలి...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22:

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, రిజిస్టర్లు, వంటశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని తెలిపారు. మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థినులకు ఫిజిక్స్ సబ్జెక్టులో పలు అంశాలను బోధించి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. తహశీల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి తో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మొక్కలు నాటేందుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన పురోగతిని పరిశీలించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు నిల్వ చేసే గదిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వంట సమయంలో పారిశుధ్య నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ కార్యదర్శుల అధికారి సతీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మనకు అన్యాయం చేశారు..అల్లాడి పాల్ రాజ్

అక్షర కలం/భద్రాచలం

తెలంగాణ మాల ప్రజలకి, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పాల్ రాజ్ ప్రజలకి ఒక విజ్ఞప్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల గ్రూప్ మూడు లో ఉన్నటువంటి మాల కులానికి రిజర్వేషన్ లేకుండా చేసి, మనకు అన్యాయం చేశాడు. ఆరు నెలలుగా విద్యా,ఉద్యోగ ప్రమోషన్లలో ఉపాధి రంగాల్లో మనకు అన్యాయం జరిగితుంది తెలంగాణ రాష్ట్రంలో ని వివిధ జిల్లాలో ఉన్న మాల ప్రజలారా. నాయకులారా.. మనకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తడి బట్టతో గొంతు కోసి,మనకు రిజర్వేషన్ లేకుండా చేశాడు,మన జీవితాలను చీకటిమయం చేశాడు, ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం, చేసిన రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల, మనకు ఐదు శాతం రిజర్వేషన్లు ఇచ్చి, ఇరవై రెండు వ రోస్టర్ పాయింట్ కేటాయించడం వల్ల మనకు అవకాశాలు



లేకుండా పోయాయి ఇది సుప్రీంకోర్టు గైడ్లెన్స్ కు వ్యతిరేకం కూడా మళ్లీ రెచ్చగొట్టడానికి దళితుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు రిజర్వేషన్ల అధ్యుడు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు జీవోను తీసుకురావడం అంటే మనల్ని రెచ్చగొట్టడమే, నిజమైన అంబేద్కర్ వాదులు, మాల కులంలో పుట్టినటువంటి ప్రతి ఒక్కరు, జరుగుతున్న అన్యాయంపై నోరు విప్పాలి, ప్రశ్నించాలి ఉద్యమించాలి, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నట్లు కాంగ్రెస్ పార్టీలో ఉన్నా మన నాయకులు ఏమనుకుంటారు అని లేట్ చేస్తే మన మనుగడకే ప్రమాదం ఉంది. మన తరపున పనిచేస్తున్న రాజకీయ నాయకులను మన సామాజిక,ఆర్థిక, రాజకీయ, అభివృద్ధిలో భాగస్వాములను చేసే విధంగా వారిని పని చేయించే విధంగా మన ఉద్యమరూపాలు, కార్యాచరణఉండాలనికోరుకుంటూన్నాను. మన యొక్క ప్రజాస్వామిక ఆకాంక్షను తెలియజేయాలి. దీని ద్వారా ఢిల్లీలో ఉన్న సోనియా గాంధీ రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే గారే కాకుండా, దేశంలోని, రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలకు మనకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేసే అవకాశంవచ్చింది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యం చేసిన చారిత్రక తప్పిదాన్ని సవరించుకునే విధంగా చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ మాల ప్రజల చేతుల్లో ఉంది. భాగ్య రెడ్డి వర్మ,బిఎస్ వెంకట్రావు, శ్యాంసుందర్,అరిగే రామస్వామి ఈశ్వరి బాయి, వెంకటస్వామి స్ఫూర్తితో మనకు జరుగుతున్న అన్యాయం మీద ఈ జూబ్లీహిల్స్ ఎలక్షన్లో పోటీ చేయాలి, ఈ దేశంలోని ఒక చర్చను లేవేదియలి. మిత్రులారా, ఇది సరి అయిన సమయం, మాల కుల నాయకులు, ఉద్యోగ నాయకులు, విద్యార్థి యువకులు,ప్రజలు, పంతాలకి, పట్టింపులకి,వ్యక్తిగత ఈగోలకు పోకుండా తెలంగాణలో ఉన్న మాల సమాజం కోసంఆలోచించి సరియైన నిర్ణయం తీసుకొని తెలంగాణమాల నాయకులు ప్రజలు,పది జిల్లాలకు సంబంధించినటువంటి ప్రతినిధులు జూబ్లీహిల్స్ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడగొట్టే కార్యచరణ ప్రణాళిక రచించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లేదు డెభై ఎనిమిది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీతో ఉన్నాం, వారు అన్యాయం చేసిన వారికి ఓట్లు వేస్తామంటే మీ పిల్లల జీవితాలు నాశనం అయిపోతాయి. ఆలోచించండి. మీరు ఆలోచించి, చర్చించి, నిర్ణయం తీసుకొని, మీ భవిష్యత్తరాలకోసం,ఏకంకావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.ప్రజలు, ఉద్యోగస్తులు,మాల సంఘాలు .విద్యార్థులు.. యువకులు మన యొక్క అహంకారాన్ని, ఈగోని పక్కకు పెట్టి, అంబేద్కర్ వారసులుగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైంది., ఒక్కటి, ఎస్సీ వర్గీకరణను సవరించాలి రెండు ,రెండు శాతం రిజర్వేషన్ పెంచాలి, మూడు,ఇరవై లోపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించాలి అని ఆరు నెలలుగా ఉద్యమం చేస్తున్న, మీరెవరు బయటకు రావడం లేదు, మీరందరూ బయటకు వచ్చి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారా, మనం బుద్ధి చెప్పాలి. మనకు అన్యాయం చేసిన పార్టీని ఓడగొట్టాలి. అని ఆయన పేర్కొన్నారు.

# రామన్నపేట పాఠశాల ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు

## విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరిక

నకిరేకల్ నియోజకవర్గం : (అక్టోబర్ 22) అక్షర కలం, ప్రతినిధి

విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుదవారం నాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని కలెక్టర్ అన్నారు. స్కూల్ లో మొత్తం ఎంత మంది టీచర్స్ ఉన్నారని, అందరూ వస్తున్నారా లేదా అని అటెండన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతి లేకుండా స్కూల్ కి రాని సిబ్బంది రికార్డు అసిస్టెంట్ కే.చక్రపాణి, ఆఫీస్ సభార్డినెట్ కోటేశ్వర్ లను సస్పెండ్ చేయమని డిఈఓ ని ఆదేశించారు. స్కూల్ లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, అందులో 10 వ తరగతిలో చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకి రోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలన్నారు. 10 వ తరగతిలో విద్యార్థులకి కలెక్టర్ గణిత పాఠాలు చెప్పారు. విద్యార్థుల చేత లెక్కలు చేయించారు. విద్యార్థులు అందరూ ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం





కావాలని అన్నారు. మీరు బాగా చదివి పరీక్షలు రాసి మంచి మార్కులు తెచ్చుకుంటే మన జిల్లాకు మంచి పేరు వస్తుందన్నారు. బుధవారం పాఠశాలకు రాని విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేసి ఎందుకు రాలేదు అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరు కూడా స్కూల్ రాకుండా ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ రాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా భూముల మాకే కావాలి

- దేవుని పేరుతో జీవనోపాధి భూములు లాక్కోవడం అన్యాయం
- ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరి మార్చుకోవాలి
- బలవంతంగా భూములు లాక్కుంటే మాకు సావే చరణ్యం
- విలేకరుల సమావేశంలో ఖమ్మం 15వ డివిజన్ అల్లిపురం దళిత రైతుల ఆవేదన

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:






ఖమ్మం: మా భూములు మాకే కావాలని, జీవనోపాధితో పాటు పిల్లల చదువుకు ఉపయోగపడుతున్న భూములను దేవుని ఆలయం పేరుతో బలవంతంగా లాక్కోవటం సరైంది కాదని ఖమ్మం అర్బన్, దంసలాపురం రెవిన్యూ, 15వ డివిజన్ అల్లిపురంకు చెందిన దళిత రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళితులు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ ధంసలాపురం రెవెన్యూ అల్లిపురం 15వ డివిజన్లోని సర్వే నెంబర్ 408 లో 15 ఎకరాల భూమిని వారసత్వంగా 12 మంది దళిత రైతులు సాగు చేసుకుంటున్నామన్నారు. పేద, అణగారిన దళిత వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం గత 60 సంవత్సరాల క్రితం భూమిలేని నిరుపేదలకు భూములను కేటాయించిందని, వారసత్వంగా వస్తున్న ఆ భూములకు పట్టా, పాస్ పుస్తకాలు కూడా ప్రభుత్వం కేటాయించిందని తెలియజేశారు. అట్టి భూమి తప్ప మాకు వేరే భూమి లేదన్నారు. వారసత్వంగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధితో పాటు పిల్లలను చదివించుకుంటున్నామని అన్నారు. తిరుమల తిరుపతి దేవాలయం పేరుతో సాగు చేసుకుంటున్న మా భూములను స్థానిక ప్రజా ప్రతినిధులు లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ వైఖరిని మార్చుకొని దళితుల అభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు. సాగు చేసుకుంటున్న మా భూములను బలవంతంగా లాక్కుంటే మాకు సావే చరణ్యం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో గద్దల రాంబాబు, గద్దల వెంకటరమణ, కొండ అమేల్యమ్మ, బర్ల రవి, బర్ల ఫ్రాన్సిస్, జొన్నలగడ్డ లలిత, ఆమదాల రోజమ్మ బర్ల కోటేష్, షేక్ మీరాబి, మద్దె పుల్లమ్మ, పి లలితమ్మ, గొర్రెముచ్చు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి ...పూనం కృష్ణ దొర



అక్షర కలం/ భద్రాచలం

ఈరోజు కుమరం భీమ్ నూట ఇరవై నాలుగొవ జయంతి జయంతి సందర్భంగా భద్రాచలం పట్నంలో జూనియర్ కాలేజీ గ్రౌండ్ పక్కన ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించిన ఆదివాసి సంఘాల నాయకులు అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, బాస్ కమిటీ నాయకులు పూనెం కృష్ణ దొరలు మాట్లాడుతూ కుమురం భీమ్ నూట ఇరవై నాలుగొవ జయంతి సభ జరపడం అంటే ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన ఇరవై రెండు- పది- పొందొమ్మిది వందల ఒక్కటి న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ ప్రాంతంలో జన్మించాడు గోండు తెగకు చెందిన కొమరం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడారు అని అన్నారు, జోడేఘాట్ ప్రాంతంలో ఆయన ఉద్యమానికి కేంద్రంగా ఉండేది అతని పోరాటం నిజం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గుండు వీరుడు నాయకుడు స్ఫూర్తితో భవిష్యత్తు ఉద్యమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు, పోరాటం లక్ష్యం పొందొమ్మిది వందల ముప్పై కాలంలో హైదరాబాద్ నిజాం పాలన ఉన్న భూస్వాములు బ్రిటిష్ పాలన ను ఎదుర్కొన్న అటవీ హక్కుల భూమి హక్కుల వంటి అనేక సమస్యలను అధ్యయనం చేసి పోరాడిన ధీరుడు అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు పొందొమ్మిది వందల నలభై సంవత్సరంలో జోడేఘాటు ప్రాంతంలో అతి దారుణంగా బ్రిటిష్ ప్రభుత్వం కాల్చి చంపిన గుండు వీరుడి యొక్క స్ఫూర్తితో అనేక హక్కులు సాధించడం జరిగిందని అన్నారు ఈనాడు అనేక పాలక ప్రభుత్వాలు ఆదివాసి హక్కులను చట్టాలను కాలరాస్తున్నాయని ఆదివాసి హక్కుల చట్టాలు జోలికొస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జీవో నెంబర్ మూడు ని పునరుద్ధరణ చేసి చట్ట రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఆదివాసి ప్రాంతాల్లో తరతరాలుగా సాగు చేస్తున్న భూములకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం రెండు వేల ఆరు ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని ఇచ్చినవారికి విద్యుత్ సోలార్ సౌకర్యం కల్పించి ఆదివాసి రైతులను ఆదుకోవాలని అన్నారు, ఆదివాసుల పైన ఫారెస్ట్ అధికారులు దాడులు ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బ్యాక్లాగ్ పోస్టులు అన్ని ఆదివాసీల తోటే నింపాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నిర్వహించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు లేదంటే రానున్న కాలంలో ఆదివాసీలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరిక చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, ఆదివాసి నాయకులు తెల్లం నరేష్, కుంజా విజయ , సోడి పృద్వి, గణేష్ ,నవీన్, శ్రీను,ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో మైనార్టీలు ముందుకు సాగాలి..మహమూద్ ఖాన్





అక్షర కలం/ భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం స్థానిక రాజపేట కాలనీలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిముద్ ఖాన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా చైర్మన్ మహిముద్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు రాజకీయాలలో కలిసికట్టుగా పని చేయాలని స్థానిక సమస్యలపై ముందడుగు వేయాలని ముస్లిం మైనార్టీల సమస్యలపై పోరాడాలనీ. నిరుపేద ముస్లింలకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అర్హులైన ముస్లిం మైనారిటీలకు అందేలా చూసుకోవాలనీ భద్రాచలం మండల కమిటీ సభ్యులకు తెలియజేశారు. భద్రాచలం నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీలందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రతి ముస్లిం మైనారిటీ సభ్యులు కార్యకర్తలు సభ్యులుగానే కాకుండా మైనారిటీ కమ్యూనిటీ ని కాపాడే సైనికులు కావాలని తెలియజేశారు. రాబోయే రోజులలో మహిళలోకూడా రాజకీయాల్లో ముందుకు నడిచి మైనార్టీ ముస్లిం మహిళల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకు నడవాలని. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళా శక్తిగా కీర్తిస్తూ మైనార్టీలకు పెద్దపీట వేశారని ఒంటరి మహిళలు. వితంతు మహిళల కొరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పలు చేయూత కార్యక్రమాలు అందిస్తుందని మహిళల ముందడుగు వేస్తూ ముందుకు సాగాలనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్,అధ్యక్షులు అలీమ్, కార్యదర్శి ఎస్కే,ఖాశీంపాష, ఉపాధ్య క్షులు ఎండి అలీ, సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్, ఎండి.యాకుబ్, సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్ వలి, సయ్యద్ యాకూబ్ పాషా, యం డి.బాబాజీ,షేక్ తాజు,మహిళా కార్యకర్తలు సయ్యద్ నసీమా, షేక్ ముంతాజ్, సయ్యద్ నౌషా, షేక్ సాహెరా, షేక్ రిజ్వాన పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఉన్న పెండింగ్ అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి...

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతిపై బుధవారం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో 44 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. పెండింగ్ పనులు పూర్తి చేసి ఎంబీ రికార్డులు వివరాలు నమోదు చేస్తే వెంటనే బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. 44 పాఠశాలల్లో పనుల పురోగతి వివరాలను పాఠశాలల వారిగా రివ్యూ చేసి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అక్టోబర్ నెలాఖరు వరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో పాఠశాలకు నీరు సరఫరా లేని పక్షంలో సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి కనెక్షన్ అందించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల సకాలంలో పూర్తి కాని పక్షంలో సంబంధిత పాఠశాల సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారుల వేతనంలో కోత విధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యా శాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఎంపీడీఓలు, ఎం.ఈ.ఓ. లు, సంబంధిత పాఠశాలల హెడ్ మాస్టర్ లు, ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు లాబాదాయక పంటలను పండించాలి... - మంత్రి వాకిటి శ్రీహరి.





అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 22.

మక్తల్: రైతులు ఒకే రకమైన పంటలు పండించడం వల్ల ఆర్థికంగా లాభంలేదని నూనె ఉత్పత్తుల పంటలను పండించడం వల్ల రైతులుఆర్థికంగానిల తొక్కుకుంటాడని ఉంటాడని రాష్ట్ర పశుసంవర్ధక,క్రీడల, యువజన సర్వీసుల మరియు మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరిఅన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి అద్వర్యంలో రైతులకు 60 క్వింటాల ఉచిత వేరుశనగ విత్తనాలు పంపిణి చేసిన మంత్రి వాకిటి శ్రీహరి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూగర్భం. రిజర్వాయర్ల వల్లా నీటివనరులు. పెరిగినందువల్ల దానికి అనుగుణంగా రైతులు లాభాల పంటలను పండించాలని రైతులను ప్రోత్సహించేందుకుగాను ప్రభుత్వం రైతులకు ఉచితంగా వేరుశనగ విత్తనా లను అందించి పంటలు పండించేలా ప్రోత్సహిస్తు న్నామని రైతులు వ్యవసాయ అధికారుల సలహా మేరకు తెగుళ్లు రాకుండా వేరీశంగా పంటను సాగు చేసి దిగుబడి పెంచేలని రైతులు లాభపడి నప్పుడే దేశ ఆర్థిక బల పడుతుందన్నారు. రైతులు బాగుపడాలని కాంగ్రెస్ ప్రభుత్వం వాదన అని అందుకు రైతులకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అందుకుగాను రైతులు పండించిన పంటలు మద్దతు ధర ఇచ్చి సన్న వడ్లకు ప్రోత్సహించేందుకు గాను క్వింటాలుకు ఐదు వందల బోనసును నేరుగా రైతు ఖాతాలకే జమచేస్తున్నామన్నారు. త్వరలో పత్తి.వరి. కోనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఈ సంవత్సరం కూడా సన్న ధాన్యంకు ప్రభుత్వం బోనస్ అందిస్తుందని రైతులని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. గత సంవ త్సరం బోనస్ రాలేదని కొంతమంది రైతులు అంటున్నారని వారు ఇచ్చిన వివరాల ప్రకారం వారి ఖాతాకు బోనస్ అందలేదని సరి అయిన పత్రాలను రైతులు పాసుపుస్తకాలు ఆధార్ కార్డు బ్యాంకు పాస్బుక్ వివరాలు తో కూడిన అన్ని వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు అందిస్తే త్వరలో బోనస్ నగదును రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. అంతకు ముందు తహసీల్దార్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గాగ్వార్. ఆర్డీవో రామ చంద్రనాయక్ . స్థానిక తాసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 234 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదాల బారిన పడకుండా సామాజిక బాధ్యతగా రోడ్డుకు అడ్డంగా పడిపోయిన ట్రాఫిక్ బారి గెట్ ను సక్రమంగా పెట్టిన యువకులను అభినందించిన డీఎస్పీ శివరాం రెడ్డి

అక్షర కలం / నల్లగొండ

నిన్న రాత్రి నల్లగొండ హైదరాబాద్ రోడ్ లో ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన బారికేడ్స్ ఎస్పీ ఆఫీసు వద్ద గాలికి అడ్డంగా పడి ఉన్న ట్రాఫిక్ బ్యారి గేట్ గమనించి అటుగా వెళ్తున్న యువకులు కంభంపాటి రాకేష్, చంద్రగిరి క్రాంతి కుమార్ ,భాషపాక శ్రవణ్ గార్లు ఇతర వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా ముందు జాగ్రత్త గా, సామాజిక బాధ్యతగా తెలుసుకొని వాటిని యధాస్థానం లో పెట్టటం జరిగింది. ట్రాఫిక్ పోలీసుకి వారు రాత్రి సమయం లో సహాయం చేసినట్లుగా ఇది గమనించిన నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు ఈ



రోజు అభినందించారు. అలాగే వారి ఆదేశాల మేరకు ఈ రోజు డీఎస్పీ శివరాం రెడ్డి గారు తన కార్యాలయంలో యువకులను సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ గారు మాట్లాడుతూ రోడ్డుకు అడ్డంగా పడిపోయిన బారికేడ్స్ పట్టణానికి చెందిన యువకులు గమనించి వాహనదారులు, ప్రజలు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా సామాజిక బాధ్యతగా పడిపోయిన వాటిని సక్రమంగా ఉంచి ప్రమాదాలు నివారించడం కూడా ఒక సామాజిక బాధ్యత అని తెలిపారు.ప్రతి ఒక్కరు ప్రజల కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ పోలీస్ వారికి సహకరించాలని పేర్కొన్నారు. అలాగే పట్టణంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.ట్రాఫిక్ జంక్షన్ల వద్ద వాహనదారులు మద్యలోనే యూ టర్న్ తీసుకోకుండా కేటాయించిన మార్గం గుండా ఒక సక్రమైన పద్ధతిలో వెళ్ళాలనీ తెలిపారు. ట్రాఫిక్ జంక్షన్ ల వద్ద యూటర్న్ తీసుకోనే క్రమంలో షార్ట్ టర్న్ లో వాహనాలను మలపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన విధంగా జంక్షన్ లో యూటర్న్ తీసుకోనీ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిఐ మహా లక్ష్మయ్య,నార్కట్పల్లి సీఐ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్టిఏ చెక్ పోస్టులు మూసివేత : బోర్డులు, బారికేడ్లు తొలగింపు

అక్షర కలం/ హైదరాబాద్:

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని రవాణా చెక్ పోస్టులను మూసివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 22న సాయంత్రం 5 గంటల లోపు మూసివేయాలని ఆ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. రెండు నెలల క్రితమే చెక్ పోస్టులను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నా కొనసాగించడంపై ఆర్టీఏపై సీఎం రేవంత్ సీరియస్ అయ్యారు ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని ట్రాన్స్పోర్ట్ చెక్ పోస్టులు మూసివేయాలని రవాణా శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. చెక్ పోస్టుల దగ్గర ఉన్న బోర్డులు, బారికేడ్లు, సిగ్నేజ్ తొలగించాలని ఆదేశించారు. సిబ్బందిని ఇతర శాఖలకు తిరిగి నియమించాలని.. చెక్ పోస్టుల దగ్గర ఎవరూ ఉండొద్దన్నారు. చెక్ పోస్టుల దగ్గర వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని వెల్లడించారు. రికార్డులు, ఫర్నీచర్, పరికరాలు వెంటనే జిల్లా ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి తరలించాలని తెలిపారు. ఆర్థిక, పరిపాలనా రికార్డులను సమన్వయం చేసి భద్రపరచాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగిన ప్రకటనలు ఇవ్వాలని చెప్పారు. చెక్ పోస్టుల మూసివేతపై సమగ్ర నివేదిక అక్టోబర్ 22 సాయంత్రం 5 గంటలలోపు సమర్పించాలని చెప్పారు రవాణాశాఖ కమిషనర్....

# మెగా జాబ్ మేళాకు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర నీటిపారుదల ,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి






అక్షర కలం /సూర్యాపేట

సమాజంలో అతిపెద్ద సమస్యగా మారిన నిరుద్యోగ సమస్యను తమవంతుగా కొంతవరకైన తీర్చాలన్న ఉద్దేశంతో ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం హుజూర్నగర్ లో ఈ నెల 25 న్ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవోలు, తహసిల్దార్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఎంపిడిఓలు, గ్రామ పాలనాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పోలీసు అధికారులతో జాబ్ మేళా పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు పిల్లల్ని కష్టపడి చదివిస్తున్నప్పటికీ ఉద్యోగావకాశాలు సరిగా లేకపోవడం, అవగాహన లేకపోవడం వల్ల వారికి ఉద్యోగ అవకాశాలు సరిగా రావడంలేదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తమ వంతు ప్రయత్నం గా కొంతవరకైనా నిరుద్యోగ సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్ ,డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ సంయుక్త సహకారంతో 25న హుజూర్నగర్ లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపాటు. 250 వరకు కంపెనీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొననున్నాయని,, గ్రామీణ ప్రాంతానికి వెళ్లి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో కంపెనీలు హుజూర్నగర్ కు వస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు,గ్రామ పాలనాధికారులు, గ్రామ పోలీసు అధికారులు గ్రామంలోని నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీలన్నీ మన గడప దగ్గరకే వస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు .ఇప్పటివరకు ఈ జాబ్ మేళాకు 12500 మంది రిజిస్టర్ చేసుకోగా, క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలని, జిల్లాలోని అన్ని గ్రామాలకు జాబ్ మేళాకు సంబంధించిన వాల్ ఫోస్టర్లు పంపించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు 5 కాపీల రెజ్యూమ్ తో పాటు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని జాబ్ మేళాకు రావాలని,జాబ్ మేళా నిర్వహించే పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో హెల్ప్ డెస్క్ లు, రిజిస్ట్రేషన్ డేస్క్ లు ఏర్పాటు చేస్తున్నామని, అంతేకాక జాబ్ మేళా కు హాజరయ్యే నిరుద్యోగులకు స్వర్ణ వేదిక ఫంక్షన్ హాలులో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు మేలు చేయాలన్న దృఢ సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. జాబ్ మేళాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నరసింహను మంత్రి ఆదేశించారు .అదేవిధంగా జాబ్ మేళాకు హాజరయ్యే వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మినిస్టర్ ఓఎస్డి ప్రవీణ్,అదనపు కలెక్టర్ కె .సీతారామారావు, ప్రజాప్రతినిధులు సరోత్తం రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతుల భాస్కర్, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు తదితరులు హాజరయ్యారు .

# పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు

ప్రజలకు పోలీసుల సేవలు , పెండ్లి పోలీసింగ్ ప్రాముఖ్యత.

పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించిన పోలీసులు.

విద్యార్థులు ఆపదలో ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచన.

అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 22.





పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా బుధవారం రోజు ధన్వాడ/ మరికల్/ మాగనూర్/ దామరగిద్ద/ మద్దూర్/ కోస్గి పోలీస్ స్టేషన్లో ఎస్సై లు పోలీసు సిబంది ఓపెన్ హౌస్ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను పోలీస్ స్టేషన్లకు ఇన్వైట్ చేసి పోలీస్ స్టేషన్లో ఏ విధంగా పని జరుగుతుందో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ దినచర్య, విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్లో జరిగే వివిధ కార్యకలాపాలు విద్యార్థులకు వివరించారు. వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, పహారా డ్యూటీలు, సీసీ కెమెరాల పనితీరు, సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టమ్, డయల్ 100 సేవలు, మహిళా భద్రత చర్యలు, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదుదారులకు రిసెప్షన్ లో ఏ విధంగా రిసీవ్ చేసుకుంటారు, పోలీస్ చట్టాలపై, ట్రాఫిక్ చట్టాలపై, దొంగతనాలు జరగకుండా రాత్రి వేళలో పగులు వేలులో పెట్రోలింగ్, బిట్ డ్యూటీలు మహిళల రక్షణ కొరకు షీ టీం పోలీసుల పనితీరు, భరోసా సెంటర్ గురించి తదితర అంశాలను ప్రాక్టికల్గా చూపించి విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసు అధికారులు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... అక్టోబర్ 21 నుండి 31 తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహించి వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, పోలీసులు విధినిర్వహణలో సంఘవిద్రోహసశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు ఎలాంటి వేగవంతమైన చర్యలు తీసుకుంటారో, ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించే విధానం, సంఘటన స్థలానికి చేరుకోవడం, సహాయక చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే "ఫ్రెండ్లీ పోలీసింగ్" కార్యక్రమం ద్వారా ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసం పెంపొందించడం, చిన్నారుల్లో చట్టం పట్ల అవగాహన పెంచడం ముఖ్యమని తెలిపారు. విద్యార్థులు లేదా గ్రామ ప్రజలు ఎటువంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా, అపరిచితులను చూసిన ధైర్యంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్ , మరికల్ ఎస్ఐ రాము, దామరగిద్ద ఎస్సై రాజు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, కోస్గి ఎస్సై బాలరాజు, మాగనూరు ఎ ఎస్ ఐ మన్నన్, పోలీసు సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 22.



ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. సమావేశంలో డిఎస్పి నల్ల పు లింగయ్య 2023 లో 31, 2024 లో 34, 2025 లో ఇప్పటిదాకా 13 ఎస్సీ ఎస్టీ కేసులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల లో నమోదు అయ్యాయని, వాటిలో 13 కేసులకు గాను 3 కేసులు చార్జిషీట్ కు రెడీగా ఉన్నాయని, మిగతావి విచారణ దశలో ఉన్నాయనీ, మరి కొన్ని కేసులకు సంబంధించి డాక్యుమెంట్స్ రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలో బడ్జెట్ కారణంగా ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ అధికారిని రాణి దేవి జిల్లా కలెక్టర్ కి తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించే విధంగా చూస్తామని ఆమె చెప్పారు. అలాగే ప్రతి నెలా జిల్లాలో పౌర హక్కుల దినం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. గత జూన్, జూలై, ఆగస్టు నెలల్లో 30 వ తేదీన పౌర హక్కుల దినం అవగాహన సదస్సులను నిర్వహించినట్లు డీఎస్పీ వివరించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ.. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి తమ పోలీసు శాఖ పరంగా పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమన్వయంతో ముందుకు వెళ్తుందని ఆయన తెలిపారు. మూడేళ్లలో మొత్తం 54 కేసులకు సంబంధించిన నష్టపరిహారం డబ్బులు మంజూరు లేక అందించ లేకపోయామని సీ సెక్షన్ అధికారిని రాణి దేవి చెప్పారు. ఈ నెల 24 న కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రంలో, 25న నారాయణ పేట లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నట్లు 30 ఏళ్ల వయస్సు దాటిన మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు కిష్ట్యా నాయక్ జిల్లా కేంద్రంలో సేవాలాల్ భవన నిర్మాణానికి స్థలం, నిధులు కేటాయించినా నేటికీ పనులు ప్రారంభం కాలేదని కలెక్టర్ కు దృష్టికి తీసుకువచ్చాడు. అలాగే మండలంలోని పేర పళ్ళ మీది తండా, కింది తండాలకు సరఫరా అయ్యే నీళ్లు సరిపోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చాడు. సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ డీపీఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ , జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమాధికారి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# 70 నుండి 75 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు






**అక్షర కలం /సూర్యాపేట**

బుధవారం అయన సూర్యాపేటలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గడచిన 20 నెలల కాలంలో 70 నుండి 75 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఇటీవల గ్రూప్ 1,గ్రూప్ 2 అభ్యర్థులకు నియామక పత్రాలు అందించడమే కాకుండా ,లైసెన్స్ సర్వేయర్ల కు కూడా నియామక పత్రాలు అందించడం జరిగిందని, అలాగే ప్రైవేటు రంగంలో కూడా ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశ విదేశాల నుండి పెట్టుబడులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రత్యేకించి సూర్యపేట జిల్లాలోని నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో సింగరేణి కాలరీస్, డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్ఛ్సంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో హుజూర్నగర్లో ఈ నెల 25న జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని ,జాబ్ మేళాకు హాజరయ్య నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇప్పటి వరకు 12,500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకోగా, ఆన్లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకోనని వారు కూడా జాబ్ మేళాకు రావచ్చు అని చెప్పారు ..15000 మందికి పైగానే నిరుద్యోగ యువత జాబ్ మేళాకు రానున్నట్లు జాబ్ మేలాకు వచ్చే వారికోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంత ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు 5 కాపీల రేజ్యుమ్ తో జాబ్ మేళాకు హాజరుకావాలని ఆయన కోరారు. ఈ సమావేశం లో సరోత్తం రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతుల భాస్కర్, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

# ఈ నెల 25న హుజూర్నగర్‌లో మెగా జాబ్ మేళా

## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**అక్షర కలం /సూర్యాపేట**

బుధవారం ఆయన సూర్యాపేటలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంజనీరింగ్ , డిగ్రీ ,







పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్లతో జాబ్ మేళా పై ఏర్పాటుచేసిన ముందస్తు సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన వారు ఎన్నో వ్యయ, ప్రయాసలకోర్చి పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తున్నారని, అయితే ఉద్యోగఅవకాశాలు లేకపోవడం, అవగాహన రాహిత్యం వల్ల వారు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఉమ్మడి నల్గొండ నిరుద్యోగ యువతకు మంచి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఎక్కువ మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. గడచిన 20 నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 70 నుండి 75 వేల మందికి కొత్త ఉద్యోగాలు కల్పించామని, పరిశ్రమల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. హుజూర్నగర్ లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు సుమారు 250 ప్రముఖ పారిశ్రామిక కంపెనీలు హాజరుకానున్నయని, క్యూఆర్ కోడ్ ద్వారా ఇప్పటివరకు 12500 మంది ఉద్యోగాల కోసం రిజిస్టర్ చేసుకున్నారని, రిజిస్టర్ చేసుకొనని వారు కూడా ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చని , 5 కాపీల రెజ్యూమ్ ,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో జాబ్ మేళాకు రావాలని, వచ్చే వారి కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సింగరేణి కాలరీస్ ,పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో పనిచేసే డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహించనుండగా జాబ్ మేళాకు వచే వారికి స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ లో ఉదయం అల్పాహారం, భోజనం అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని, అందువల్ల ఆయా కళాశాలల యాజమాన్యాలు ఎక్కువ మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొందేలా అవగాహన కల్పించడమే కాకుండా, రిజిస్ట్రేషన్ చేయించాలని,కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహిస్తున్న జాబ్ మేళా సూర్యాపేట జిల్లా నిరుద్యోగ యువతకే కాకుండా, ఉమ్మడి నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతకు ఒక చక్కని అవకాశం అని, అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్ఛ్సంజ్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ రాజేశ్వర్ రెడ్డి ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఓ ఎస్ డి ప్రవీణ్ మాట్లాడారు. పలువురు ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రతినిధులు మాట్లాడుతూ హుజూర్నగర్ లో నిర్వహించనున్న మెగాజాబ్ మేళాకు స్పందన బాగుందని, తమవంతుగా ఎక్కువమంది నిరుద్యోగ యువతను జాబ్ మేళాకు పంపించేలా సోషల్ మీడియా, ఎస్ఎంఎస్ ల, ద్వారా సమాచారాన్ని అందించడమే కాకుండా అన్ని రకాలుగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ, అడిషనల్ కలెక్టర్ కె. సీతారామారావు, సింగరేణి ప్రతినిధులు శ్రీధర్, చందర్ డీట్ ప్రతినిధి వంశీ,ప్రజా ప్రతినిధులు సరోత్తం రెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్, కొప్పుల వేణారెడ్డి, పోతుల భాస్కర్, చింతల లక్ష్మి నారాయణ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, డిగ్రీ, ఇంజనీరింగ్ , పాలిటెక్నిక్ ,ఐటిఐ కళాశాలల ప్రిన్సిపాల్స్,కరస్పాండెంట్స్ హాజరయ్యారు .

# ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**అక్షర కలం /సూర్యాపేట**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా నియామకం అయిన వైద్యాధికారులు డాక్టర్ ఎస్ సాయి కృష్ణ,డాక్టర్ యన్ అమూల్య, డాక్టర్ బి ప్రణీత్ నాయక్,డాక్టర్ ప్రతిమలకు నియామక పత్రాలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పి కే నరసింహ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖం హాజరయ్యారు.

## గోపూజ కార్యక్రమం హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి.....

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 22,**

నారాయణపేట జిల్లాలోని మక్తల్ మం, పస్పుల గ్రామం దగ్గర లో (అనాకూలం గోకులం)–గోశాల లో జరిగిన గోపూజా కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి మరియు మక్తల్ బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎ.మహిపాల్ రెడ్డి, మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, మక్తల్ బి ఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,మారుతి గౌడ్,.నాయుడు,జుట్ల.సాగర్, మరియు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**– పేట సీఐ శివ శంకర్.**



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి : అక్టోబర్ – 23,**

పేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు పై విద్యార్థులకు అవగాహనప్రజలకు పోలీసుల సేవలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత. పోలీస్ చట్టాల పైన అవగాహన,పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా ఈరోజు నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్ధ్యేశించి సి శివ శంకర్ మాట్లాడుతూ...అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ ఐ ఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విద్యార్థిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఊదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగహన కల్పిం చడం జరిగింది అని తెలిపారు. పైవిషయాలకు సంబంధించి అర్మోరర్లు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది, డయల్ 100 పోలీసులు, పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్ తదితరులు వి ద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, మద్దయ్య, గాయత్రి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కుల్ల సిమెంట్ అమ్ముతున్న వ్యాపారిపై కేసు నమోదు

**చిట్యాల : (అక్టోబర్ 22) అక్షర కలం, ప్రతినిధి**

సిమెంట్ ట్యాంకర్ ల నుంచి అక్రమంగా కుల్ల సిమెంటు తీసి విక్రయిస్తున్న వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల పట్టణ కేంద్రంలోని గుండాల శ్రీను భువనగిరి రోడ్డులో గల తన సిమెంట్ బ్రిక్స్ తయారు చేసే ప్లాంట్ వద్ద అక్రమంగా సిమెంట్ ట్యాంకర్ల నుండి లూజ్ సిమెంట్ తీసి ఇతరులకు విక్రయిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం రావడంతో వెంటనే ప్లాంట్ వద్దకు వెళ్లి చూడగా 83 సిమెంట్ బ్యాగులు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ బ్యాగులలో ఒక్కో దానిలో 50 కిలోల కుల్లా సిమెంటు నింపి విక్రయిస్తున్నట్లు తెలిసింది. సిమెంటును తక్కువ ధరకు కొనుగోలు చేసి మార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తూ అక్రమ లాభాలు పొందుతున్న శీను పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు..

# రాఘవేంద్ర స్వామి ని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి



**అక్షర కలం,/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్: 22**



మక్తల్: ప్రముఖ పుణ్యక్షేత్రము మంత్రాలయంలో నెలకొని ఉన్న రాఘవేంద్ర స్వామిని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కర్ణాటక డూప్యూటీ సీఎం డి కె శివ కుమార్, బుధవారం ఉదయం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.బుధవారం ఉదయం కర్నూల్ జిల్లాలోనిప్రముఖ పుణ్య క్షేత్రం మంత్రాలయం కార్తీకమాస ప్రారంభం రోజు కావడంతో పర్యటన లో కర్ణాటక డిప్యూటీ సీఎం డి కె శివ కుమార్, నీటిపారుదల శాఖామంత్రి బోసురాజు రావడంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి వారితో కలిసి శ్రీ గురు రాఘవేంద్ర స్వామి వారిని గర్భగుడిలో దర్శించు కున్నారు.అనంతరం ఆలయ పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామి వారి ఆశీస్సులు మంత్రులు స్వీకరించారు.ఈ సందర్భంలో పీఠాధిపతి స్వామి వారు ఇరు రాష్టాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలు అభ్యున్నతితో జీవించాలని ఆశీర్వదించారు.

# భూక్య లాలు కుటుంబానికిఆర్థిక సాయం అందించిన ఎర్రబోడు మత్స్యశాఖ చెరువు సొసైటీ..

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామ చెరువు మత్స్యశాఖ సొసైటీ కమిటీ సభ్యుడు భూక్యాలాలు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మృతి చెందారు తమ వంతు సహాయంగా ఎర్రబోడు చెరువు మత్స్యశాఖ సొసైటీ తరపున భూక్యాలాల్ కుటుంబానికి 9వేల, రూపాయలు ఆర్థిక సాయం అందించి, పరమర్శించారు , వారి కుటుంబానికి మనోదర్యాని నింపి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రంలో కారేపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ వజ్జారామారావు, మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ, ఉపసర్పంచ్ వజ్జా నరేష్, చరప వీరస్వామి వజ్జా శేఖర్, పాయం యాదగిరి,కరపటి సమరం, లచ్చు, సురేష్, రామకృష్ణ, పాల్గొన్నారని పేర్కొన్నారు



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955